Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309




విలువైన ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి

ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 309 పేజిలు : 08, వెల రూ. 4 రూ/ శనివారం 06- 06 - 2026
PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,

## సైకిల్ తొక్కితే ఆరోగ్యంతో పాటు
# పర్యావరణానికి ఎంతో మేలు

- విశాఖలో సైక్లింగ్, వాకింగ్ కోసం ప్రత్యేక మార్గాలు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖలో నెట్ జీరో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- విశాఖలో "వర్సిటీకి కావాల్సిన కరెంటును 100 శాతం ఇక్కడే ఉత్పత్తి చేసుకోవాలి
- సైక్లింగ్, వాకింగ్ కోసం ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేస్తామన్న సీఎం
- చెట్లు లేని ఖాళీ స్థలాలు, భవనాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలి
- హైదరాబాద్ తరహాలో ఇక్కడ కూడా పచ్చదనం అభివృద్ధి చేయాలి



**విశాఖపట్నం :** ప్రతిరోజూ సైకిల్ తొక్కితే ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖలో నెట్ జీరో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఏయూ నుంచి నోవాటెల్ హోటల్ వరకూ సైకిల్ తొక్కారు. కాలుష్య రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఈ సందర్భంగా చంద్రబాబు పిలుపునిచ్చారు.విశాఖలో సైక్లింగ్, వాకింగ్ కోసం ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో సీఎం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ "వర్సిటీకి కావాల్సిన కరెంటును 100 శాతం ఇక్కడే ఉత్పత్తి చేసుకోవాలి. చెట్లు లేని ఖాళీ స్థలాలు, భవనాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు - మిగతా 2 లో

## మొక్కలు నాటడమే కాదు
# వాటిని సంరక్షించాలి

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేళ పవన్ కల్యాణ్ పిలుపు
- సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమంలో పాల్గొన్న పవన్
- సీడ్ బాల్స్ తయారుచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పవన్
- 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారు చేయడమే లక్ష్యం
- కొండపల్లి సమీపంలోని మూలపాడు బటర్‌ఫ్లై పార్కుకు ఉపముఖ్యమంత్రి
- తన తల్లి అంజనా దేవికి అంకితం ఇస్తూ మొక్క నాటిన వైనం



**అమరావతి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒక వినూత్నమైన, అర్థవంతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇస్తూనే... ఇటు ఒక భావోద్వేగపూరితమైన వ్యక్తిగత స్ఫూర్తితో ఆయన తీసుకున్న నిర్ణయం ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది.ఎన్టీఆర్ జిల్లాలోని మూలపాడు 'బటర్ ఫ్లై పార్క్' (సీతాకోకచిలుకల పార్క్)ను సందర్శించిన పవన్ కళ్యాణ్... అక్కడ ఎంతో అరుదైన, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన 'తెల్ల పొనికి' మొక్కను నాటారు. ప్రపంచప్రసిద్ధి చెందిన - మిగతా 2 లో




### బీజేపీకి అన్నామలై రాజీనామా

- ఆమోదించిన అధిష్ఠానం
- అధికారికంగా ప్రకటించిన నితిన్ నబీన్
- బుజ్జగించేందుకు బీజేపీ చేసిన ప్రయత్నాలు విఫలం
- కొత్త ప్రాంతీయ పార్టీ పెట్టేందుకు యోచన
- పొత్తుల విషయంలో విభేదాల వల్లే రాజీనామా
- తమిళనాడు బీజేపీకి ఇది పెద్ద ఎదురుదెబ్బ




### మనుషులపైనే తిరగబడనున్న ఏఐ!

- నిజం కాబోతున్న 'రోబో' సినిమా
- మనుషుల నియంత్రణను ఏఐ దాటొచ్చని ఆంత్రోపిక్
- తమను తామే అభివృద్ధి చేసుకుంటున్న ఏఐ
- క్లాడ్ సొంతంగానే 80 శాతం కోడింగ్ రాసినట్లు వెల్లడి
- ఏఐ అభివృద్ధిని తాత్కాలికంగా ఆపాలని ప్రతిపాదన

# వైఎస్ షర్మిలకు దక్కని రాజ్యసభ టికెట్ !

- షర్మిల కర్ణాటక నుంచి రాజ్యసభకు పోటీ చేయబోతున్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం
- కర్ణాటక నుంచి మూడు స్థానాలను ప్రకటించిన పార్టీ అధిష్ఠానం
- షర్మిలకు టికెట్ దక్కకపోవడంతో అభిమానుల నిరాశ



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కర్ణాటక నుంచి రాజ్యసభకు పోటీ చేయబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా జోరుగా సాగిన ఊహాగానాలకు తెరపడింది. కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా ప్రకటించిన రాజ్యసభ అభ్యర్థుల తుది జాబితాలో షర్మిలకు చోటు దక్కలేదు. కర్ణాటక నుంచి ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలను భర్తీ చేసే క్రమంలో.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. - మిగతా 2 లో

# బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం



- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, సరిహద్దుల భద్రతను కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది

**ఢిల్లీ :** బంగాల్, త్రిపుర, బిహార్‌లలో అక్రమ వలసల కారణంగా జరుగుతున్న జనాభా మార్పులను కేంద్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో సహించబోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశ సరిహద్దుల రక్షణలో - మిగతా 2 లో

# శాఖ నచ్చలేదని కర్ణాటక మంత్రి రాజీనామా

- డీకే శివకుమార్‌కు షాక్..
- మంత్రిపదవికి రామలింగారెడ్డి రాజీనామా
- బెంగళూరు అభివృద్ధి శాఖ దక్కకపోవడంతో అసంతృప్తి
- డీకే శివకుమార్ మాట తప్పారని ఆరోపణ
- కెమెరా ముందే రాజీనామా లేఖపై సంతకం
- ఎమ్మెల్యేగా కొనసాగుతానని ప్రకటన

2 లో





# హైదరాబాద్ జనాభా కోటిన్నర!

- ఇప్పటివరకు లెక్క
- హైదరాబాద్ మొదటి దశ జనగణనలో 1.3 కోట్ల మంది
- తాళం వేసిన 5.42 శాతం ఇళ్లకు రీ సర్వే
- ఈ నెల 9న పూర్తికానున్న గడువు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం 2010 నాటి జనాభా లెక్కలు, ఓటర్ల సంఖ్యను ఆధారంగా చేసుకుని ఓఆర్ఆర్ పరిధిలో 1.34 కోట్ల మంది ఉంటారని అంచనా వేసింది. కానీ ఇపుడు ఆ అంచనాలు దాటిపోయి గణాంకాలు - మిగతా 2 లో

# ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోం



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏపీతో చర్చలు జరుగుతున్నాయి
- పాలమూరు ప్రాజెక్టును సందర్శించిన రేవంత్ రెడ్డి
- ఏపీతో సమస్యల పరిష్కారికే ప్రాధాన్యత ఇస్తామని వెల్లడి
- బీఆర్ఎస్ హయాంలో పాలమూరు జిల్లా నిర్లక్ష్యానికి గురైందని విమర్శ

**హైదరాబాద్ :** పాలమూరు ప్రాజెక్టు సందర్శన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా, గోదావరి జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే తెలంగాణ ప్రజలకు శుభవార్త చెబుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఏపీతో చర్చలు జరిపినా రాష్ట్ర చట్టబద్ధమైన వాటాలో ఒక్క చుక్క నీటిని - మిగతా 2 లో

# హైదరాబాద్‌లో ఎబోలా కలకలం


- గాంధీ ఆసుపత్రిలో ముగ్గురు అనుమానితులు
- ఒకే అంతర్జాతీయ విమానంలో ప్రయాణించిన ముగ్గురిలో లక్షణాలు
- సూడాన్ నుంచి వచ్చిన ప్రయాణికుడికి ఎయిర్‌పోర్ట్‌లోనే గుర్తింపు
- నిర్ధారణ కోసం నమూనాలను పూణె వైరాలజీ ల్యాబ్‌కు పంపిన అధికారులు
- ఆందోళన వద్దని, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖ వెల్లడి




**హైదరాబాద్ :** భాగ్యనగరంలో ఎబోలా వైరస్ కలకలం రేపుతోంది. ఎబోలా తరహా లక్షణాలతో ముగ్గురు వ్యక్తులు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చేరడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామంతో అప్రమత్తమైన తెలంగాణ ఆరోగ్య శాఖాధికారులు, బాధితులను ప్రత్యేక ఐసోలేషన్ వార్డుకు తరలించి వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఉంచారు.వివరాల్లోకి వెళితే.. శుక్రవారం ఉదయం ఎబోలా ప్రాథమిక లక్షణాలతో ఇద్దరు వ్యక్తులు జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిని ఆశ్రయించారు. పరిస్థితిని గమనించిన వైద్యులు వారిని తక్షణమే గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. దీంతో గాంధీలో చేరిన ఎబోలా అనుమానితుల సంఖ్య మూడుకు చేరుకుంది. ప్రాథమిక దర్యాప్తులో ఈ ముగ్గురు - మిగతా 2 లో

# సంపాదకీయం

## కల్లుగీత వృత్తిని ఆధునికీకరించాలి



పెట్టుబడిదారీ విధానం, కార్పొరేట్ శక్తుల విస్తరణ కారణంగా నేడు గ్రామీణ ప్రాంతాల్లోని అనేక సంప్రదాయ వృత్తులు తీవ్ర సంక్షోభంలో పడ్డాయి. చేనేత, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, కంసాలి వంటి వృత్తులపై కార్పొరేట్ శక్తుల ప్రభావం పడటంతో, ఆయా రంగాల వారు ఉపాధి కోల్పోయి కంపెనీలలో దినసరి కార్మికులుగా మారుతున్నారు. నేడు ఇదే పరిస్థితి క్రమంగా కల్లుగీత వృత్తికి కూడా విస్తరిస్తోంది. సరైన ఆదాయం లేకపోవడం, వృత్తి పట్ల సామాజిక గౌరవం తగ్గడం, ప్రమాదాల బారిన పడటం, అమ్మకాలపై ఉన్న ఆంక్షల కారణంగా గీత కార్మికుల సంఖ్య రోజురోజుకూ క్షీణిస్తోంది.తెలంగాణలో ప్రకృతి సిద్ధంగా పెరిగిన తాటి, ఈత చెట్లు దాదాపు ఒక కోటి వరకు ఉన్నాయి. ఇవి పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా, లక్షలాది మంది గీత కార్మికులకు జీవనోపాధిని కల్పిస్తున్నాయి. ఎలాంటి రసాయనాలు, కృత్రిమ ప్రక్రియలు లేకుండా స్థానిక వృత్తిదారులు సేకరించే ఏకైక సహజ పానీయం కల్లు. నాటి గ్రామీణ ప్రాంతాల్లో శ్రమజీవుల అలసటను తీర్చేందుకు ఈ ప్రకృతి పానీయం ఎంతో దోహదపడింది. మన సంస్కృతిలో అంతర్భాగమైంది.గ్రామాల్లోకి సారాయి, వైన్ షాపుల ప్రవేశంతో కల్లుగీత వృత్తిపై తీవ్ర ప్రభావం పడింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఖజానాను నింపుకోవడమే లక్ష్యంగా ఎక్సైజ్‌శాఖ ద్వారా బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ, లిక్కర్ విక్రయాలను పెంచుతున్నాయి. దీనికి తోడు, బహుళజాతి కంపెనీల ఉత్పత్తులైన పలు సాఫ్ట్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్ మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. ఫలితంగా మన సహజ పానీయం అమ్మకాలు పడిపోయాయి. ఆరోగ్యానికి హానిచేసే ఆయా రసాయన పానీయాలను సేవించి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు.కరోనా మహమ్మారి తర్వాత ప్రజలు ఆర్గానిక్, సహజ సిద్ధమైన ఉత్పత్తులను వాడేందుకు మొగ్గుచూపుతున్నారు. శాస్త్రీయంగా చూస్తే ఒక్క తాడి చెట్టు 100 వాటర్ ఫిల్టర్లతో సమానం. రాష్ట్రంలో ఉన్న ఒక కోటి చెట్లలో ప్రస్తుతం కేవలం 20శాతం మాత్రమే వినియోగంలో ఉన్నాయి. వీటి ద్వారా రోజుకు సుమారు 80 లక్షల లీటర్ల ఉత్పత్తి జరుగుతూ, 40 కోట్ల రూపాయల ఆదాయం లభిస్తోంది. కానీ మిగిలిన 80శాతం వృక్ష సంపద ఎలాంటి వినియోగం లేక వృథాగా ఉంది.కల్లును కేవలం దిగువ తరగతుల పానీయంగా చూసే అపోహలను, అపరిశుభ్రమైనదనే ముద్రను తొలగించాలి. పర్యాటక ప్రాంతాల్లో సంప్రదాయ ఆహార పానీయాల జాబితాలో దీనికి సముచిత స్థానం కల్పించాలి. 'నీరా'ను ఒక బ్రాండెడ్ సాఫ్ట్ డ్రింక్‌గా మార్చి, దాని అమ్మకాలను సరళీకరించాలి. రెస్టారెంట్లు, శీతల పానీయాల దుకాణాలు, సూపర్ మార్కెట్లలో ఇది లభ్యమైతే కచ్చితంగా ఇదొక ట్రెండ్ సృష్టిస్తుంది. ఈ వృత్తిని నమ్ముకున్న లక్షలాది మందికి ఉపాధి కల్పించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రభుత్వం తక్షణమే ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి.'నీరా'తో పాటు తాటిబెల్లం, చక్కెర వంటి అనుబంధ ఉత్పత్తులను పెద్ద ఎత్తున మార్కెట్లోకి తేవాలి. కల్లు, నీరా సేకరణలో చెట్లు ఎక్కేందుకు సురక్షితమైన పరికరాలు, నిల్వ ఉంచేందుకు శీతలీకరణ (కోల్డ్ స్టోరేజ్) వంటి ఆధునిక పద్ధతులు అవలంబించాలి. గీత కార్మికుల భద్రత దృష్ట్యా తక్కువ ఎత్తు ఉండి, ఎక్కువ ఉత్పత్తినిచ్చే హైబ్రిడ్ రకం తాటి, ఈత చెట్లను పెంచేలా రీసెర్చ్ విభాగాలు పనిచేయాలి. ప్రకృతి మనకిచ్చిన ఈ గొప్ప సంపదను సద్వినియోగం చేసుకుంటే అటు కార్మికులకు ఉపాధి, ఇటు ప్రజలకు ఆరోగ్యం చేకూరతాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ వృత్తిని ఆధునికీకరించి, పూర్వ వైభవం తీసుకురావాలి.

# వైఎస్ షర్మిలకు దక్కని రాజ్యసభ టికెట్ !

**మొదటిపేజీ తరువాయి - కర్ణాటక కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులు వీరే:**

మల్లికార్జున్ ఖర్గే: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు

పవన్ ఖేడా: ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి.

మన్సూర్ అలీ ఖాన్: కేంద్ర మాజీ మంత్రి రెహ్మాన్ ఖాన్ కుమారుడు.

మల్లికార్జున్ ఖర్గే ఈరోజు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మాజీ సీఎం సిద్ధరామయ్య సహా పలువురు కీలక నేతలు హాజరుకానున్నారు. మరోవైపు, రాజ్యసభ ద్వారా పార్లమెంట్‌లో అడుగుపెట్టాలనుకున్న షర్మిలకు ఈసారి టికెట్ దక్కకపోవడంతో ఆమె అనుచరులు, కాంగ్రెస్ అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.

# బీజేపీకి అన్నామలై రాజీనామా

మొదటిపేజీ తరువాయి - కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి తెరదించుతూ తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఢిల్లీలో బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిసి ఆయన తన రాజీనామా లేఖను సమర్పించారు. అధిష్ఠానం దాన్ని ఆమోదించింది. అన్నామలై పార్టీలోనే కొనసాగేలా చూసేందుకు బీజేపీ అగ్రనాయకత్వం చివరి నిమిషం వరకు యత్నించింది. అయినప్పటికీ ఆయన మాత్రం తన నిర్ణయానికే మొగ్గు చూపారు.తమిళనాడులో సొంతంగా బలాన్ని పెంచుకోకుండా ఏఐఏడీఎంకేతో పొత్తు పెట్టుకోవాలనే కేంద్ర నాయకత్వ వ్యూహాలపై అన్నామలై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయన త్వరలోనే 'తమిళ్ ఫస్ట్' అనే నినాదంతో ఓ సరికొత్త ప్రాంతీయ పార్టీని పెట్టబోతున్నట్లు సన్నిహిత వర్గాలు చెబున్నాయి. మాజీ ఐపీఎస్ అధికారి అయిన అన్నామలై నిష్క్రమణ తమిళనాడులో బీజేపీకి పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది. దూకుడుగా సాగించిన ప్రచారం, ప్రత్యర్థులపై చేసిన పదునైన విమర్శలే ఆ రాష్ట్రంలో బీజేపీని ఒక బలమైన శక్తిగా నిలబెట్టాయని నిపుణులు చెబుతున్నారు.

## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

మొదటిపేజీ తరువాయి - ఉన్న లోపాలను అధిగమించడానికి, భద్రతను కట్టుదిట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. శుక్రవారం త్రిపురలోని లంకాముర సరిహద్దు అవుట్‌పోస్ట్‌లో బీఎస్ఎఫ్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దుల భద్రతను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్మార్ట్ బోర్డర్" ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని అమిత్ షా ప్రకటించారు. ఈ సరికొత్త విధానాన్ని దేశవ్యాప్తంగా మొదటగా ఏడు నుంచి ఎనిమిది ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కొత్త భద్రతా వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికత, స్థానిక పరిపాలన, సరిహద్దు కాపలాదారులు ఉంటారని పేర్కొన్నారు.

# ఒక్క చుక్క నీటిని కూడా వదులుకోం



మొదటిపేజీ తరువాయి - కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము 'పంచాయతీ' కంటే 'పరిష్కారానికే' ప్రాధాన్యత ఇస్తామని... పాలమూరు, డిండి పెండింగ్ ప్రాజెక్టులకు క్లియరెన్స్ వస్తేనే మిగతా చర్చలు ముందుకు సాగుతాయని తేల్చి చెప్పారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లా తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని సీఎం మండిపడ్డారు. గత ప్రభుత్వం కనీసం భూసేకరణ పనులను కూడా పూర్తి చేయకపోవడం వల్లే ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు. కష్టకాలంలో కేసీఆర్‌ను ఆదుకున్న పాలమూరును అధికారంలోకి వచ్చాక ఆయన పట్టించుకోవడం మానేశారని ఆరోపించారు. వలసల జిల్లా అయిన పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న సీఎం.. ఈ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటున్నట్లు హామీ ఇచ్చారు.

# విలువైన ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి

కోట్ల రూపాయిల విలువైన ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. క్యూర్ పరిధిలో ఎల్ఐజీ, ఎంఐజీ వర్గాలకు లక్ష ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఉన్నతాధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు ఇంటి స్థలంలో యాజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు.2026-27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 3.50 లక్షల ఇళ్లకు పరిపాలనా అనుమతులు ఇస్తామని పేర్కొన్నారు.

# సైకిల్ తొక్కితే ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి ఎంతో మేలు




మొదటిపేజీ తరువాయి - చేయాలి. ఇప్పటికే రూ.5,18,000 విలువైన విద్యుత్ ఆదా అయింది. తిరుమల తరహాలో క్యాంపస్ మొత్తాన్ని పచ్చదనంతో నింపాలి. ప్రపంచంలోని వివిధ రకాల మొక్కలను తీసుకొచ్చి ఇక్కడ నాటాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు."పెరుగుతున్న ఎండలు, వాతావరణ మార్పులను తట్టుకునేలా చేయాలి. హైదరాబాద్ తరహాలో ఇక్కడ కూడా పచ్చదనం అభివృద్ధి చేయాలి. హాస్టళ్లు, కాలేజీల నుంచి వచ్చే తడి చెత్త, ఆకులను కంపోస్టుగా మార్చాలి. వ్యర్థాల నుంచి బయోగ్యాస్ తయారు చేసి వంట గదులకు ఉపయోగించాలి. రీసైక్లింగ్‌కు పనికొచ్చే వ్యర్థాలను వేరు చేసి పంపాలి. దేనికీ పనికిరాని చెత్త కోసం 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్ ఉపయోగించాలి. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. క్యాంపస్ నుంచి ఒక్క చుక్క నీరు కూడా బయటకు పోకూడదు. శుద్ధి చేసిన నీటిని చెట్లకు ఉపయోగించాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.పైప్‌ల ద్వారా వచ్చే గ్యాస్‌తో వంటలు చేయాలి. వంటల కోసం ఎలక్ట్రిక్ స్టవ్‌లు లేదా పీఎన్‌జీ గ్యాస్ మాత్రమే వాడాలి. ప్రొఫెసర్లు, నిపుణులతో కూడిన కమిటీ వేసి ఇన్-హౌస్ నాలెడ్జ్ ఉపయోగించుకోవాలి. ప్రతి విద్యార్థి ఐడియాలను తీసుకుని యాక్షన్ ప్లాన్‌లో భాగస్వామ్యం చేయాలి. ప్రపంచంలోనే టాప్ 10 లేదా టాప్ 20 నాలెడ్జ్ యూనివర్సిటీల సరసన ఏయూను నిలపాలి. క్యాంపస్ లోపల ఎలక్ట్రికల్ సైకిళ్లను అందుబాటులోకి తేవాలి. సైక్లింగ్ ద్వారా కాలుష్యం తగ్గడమే కాకుండా ఫిట్‌నెస్ పెరుగుతుంది" అని సీఎం సూచించారు. అనంతరం నెట్ జీరో కార్యక్రమంలో భాగంగా ఏయూ నుంచి నోవాటెల్ వరకు సీఎం చంద్రబాబు సైకిల్‌పై ప్రయాణించారు.రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆ స్ఫూర్తితో పనిచేస్తే రాష్ట్రంలో వాతావరణ సమతుల్యత సాధించవచ్చన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విశాఖ ఆంధ్ర వర్సిటీ మైదానంలో ముఖ్యమంత్రి మొక్క నాటారు. తిరుమలకు వెళ్తే మనసుకు ఎంత ప్రశాంతత లభిస్తుందో, ఆంధ్ర వర్సిటీ క్యాంపస్‌కు వచ్చినా అలాంటి అనుభూతి కలిగేలా తయారు చేయాలని దిశానిర్దేశం చేశారు. ఆ పరిస్థితి రావాలంటే పచ్చదనం పెంపే ఏకైక మార్గమన్నారు. అదే సమయంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి, చెత్త నుంచి సంపద సృష్టితో పర్యావరణ పరిరక్షణ, ఆదాయార్జన సాధ్యమవుతాయని సీఎం అన్నారు.విశాఖలోని ఏయూ నుంచి నోవాటెల్ హోటల్ వరకు ఐదున్నర కిలోమీటర్ల దూరాన్ని 21.18 నిమిషాల్లో చంద్రబాబు చేరుకున్నారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్‌కు చేరుకున్నారు. ఎండత తీవ్రత ఎక్కువగా ఉన్నా లెక్కచేయకుండా ప్రజలకు అభివాదం చేస్తూ సైకిల్‌పై ముందుకు సాగారు. సైకిల్ ర్యాలీలో సీఎం చంద్రబాబు వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు డీబీవీ స్వామి, జిల్లా ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నారు.

# మనుషులపైనే తిరగబడనున్న ఏఐ!



మొదటిపేజీ తరువాయి - సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన 'రోబో' సినిమాలో వశీకరణ్ సృష్టించిన చిట్టి.. తనను తాను అప్‌గ్రేడ్ చేసుకుని, మనుషులపైనే ఎదురుతిరిగి విధ్వంసం సృష్టిస్తుంది. సరిగ్గా అలాంటి సైన్స్ ఫిక్షన్ సినిమా సీనే ఇప్పుడు నిజం కాబోతోందంటూ ప్రముఖ ఏఐ సంస్థ 'ఆంత్రోపిక్' సంచలన హెచ్చరిక చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత భవిష్యత్తులో మనుషుల నియంత్రణను దాటిపోయే ప్రమాదం ఉందని స్పష్టం చేసింది.క్లాడ్ ఏఐ చాట్‌బాట్‌ను రూపొందించిన ఈ సంస్థ.. భవిష్యత్తులో ఏఐ వ్యవస్థలు తమకు తామే మరింత శక్తిమంతమైన కొత్త రూపాలను సృష్టించుకునే స్థాయికి చేరుకుంటున్నాయని తెలిపింది. దీన్నే సాంకేతిక భాషలో 'రికర్సివ్ సెల్ఫ్ ఇంప్రూవ్‌మెంట్' అని పిలుస్తారు. సినిమాలో చిట్టి రోబో తనలాంటి వందలాది రోబోలను తయారు చేసుకున్నట్లే.. నిజ జీవితంలోనూ ఏఐ మనుషుల ప్రమేయం లేకుండా తన తర్వాతి తరాన్ని సృష్టించుకోగలదని పేర్కొంది.ప్రస్తుత 2026 మే నెల నాటికే తమ సాఫ్ట్‌వేర్ కోడ్ బేస్‌లో ఏకంగా 80 శాతానికి పైగా కోడింగ్‌ను మనుషులు కాకుండా క్లాడ్ ఏఐ మాత్రమే స్వయంగా రాసిందని సంస్థ వెల్లడించింది. ఈ పరిణామం సైన్స్, వైద్య రంగాలకు ఎంతో మేలు చేసినప్పటికీ.. నియంత్రణ కోల్పోతే ఊహించని ముప్పు తెస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వేగవంతమైన మార్పుల నేపథ్యంలో ప్రపంచంలోని అన్ని ప్రముఖ టెక్నాలజీ సంస్థలు కలిసి ఏఐ అభివృద్ధిని కొన్నాళ్ల పాటు 'తాత్కాలికంగా నిలిపివేయాలని' ఆంత్రోపిక్ ప్రతిపాదించింది.టెక్నాలజీ కంటే సమాజం, భద్రతా పరిశోధనలు వెనుకబడిపోకుండా ఉండటానికే ఈ విరామం అవసరమని ఆంత్రోపిక్ స్పష్టం చేసింది. అయితే తీవ్రమైన పోటీ ఉన్న ఈ తరుణంలో అన్ని సంస్థలను ఒప్పించి ఏఐ పరిశోధనలను ఆపడం ప్రాక్టికల్‌గా చాలా కష్టమని పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కొందరు మాత్రం ఈ భయాలను కొట్టిపారేస్తున్నారు. సినిమాలో చూపించినట్లు మనుషుల ఉనికికే ముప్పు వస్తే గనుక మనుషులు ఎప్పుడైనా ఏఐ ప్లగ్‌ను లాగేసి దాన్ని ఆపొచ్చని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# శాఖ నచ్చలేదని కర్ణాటక మంత్రి రాజీనామా



మొదటిపేజీ తరువాయి - ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసి మంత్రిమండలి ఏర్పడిన కొన్నిరోజులకే కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో తీవ్ర అసమ్మతి జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. ఆశించిన మంత్రిత్వ శాఖ దక్కలేదనే అసంతృప్తితో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మంత్రి రామలింగారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'బెంగళూరు నగరాభివృద్ధి' శాఖను కేటాయించకపోవడమే ఆయన కఠిన నిర్ణయానికి కారణమని సమాచారం. కెమెరాల ముందే తన రాజీనామా లేఖపై సంతకం చేసిన ఆయన.. దాన్ని విలేకరులకు చూపిస్తూ తన అసంతృప్తిని పంచుకున్నారు.ముఖ్యమంత్రి అయిన తర్వాత బెంగళూరు అభివృద్ధి శాఖను తనకు అప్పగిస్తానని డీకే శివకుమార్ గతంలో ఇంటికి వచ్చి మరీ మాటిచ్చారని రామలింగారెడ్డి మీడియా ముందు చెప్పారు. ప్రమాణ స్వీకారానికి ముందు రోజు కూడా డీకేఎస్‌ను కలిసినప్పుడు ఇదే శాఖ ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు. తనకు జరిగిన ఈ అవమానంతో నిరాశకు గురయ్యానని, అందుకే మంత్రి పదవిని వదులుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అయితే తాను కేవలం మంత్రి పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నానని, కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఎమ్మెల్యేగా కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ విషయంలో తనకు సిద్ధరామయ్యపై గానీ, శివకుమార్‌పై గానీ ఎలాంటి వ్యక్తిగత కోపం లేదన్నారు.ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ నేత రామలింగారెడ్డి.. బెంగళూరు అభివృద్ధి శాఖ మినహా మరే ఇతర శాఖను తీసుకోనని ముందే తేల్చి చెప్పారు. అయినప్పటికీ ఆయనకు 'భారీ, మధ్య తరహా నీటిపారుదల' శాఖను కేటాయించడంతో ఈ వివాదం మొదలైంది. గతంలో సిద్ధరామయ్య ప్రభుత్వంలో రవాణా, హోం శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన.. తన రాజీనామా లేఖను స్వయంగా సీఎంకు ఇవ్వకుండా ఓ వ్యక్తి ద్వారా ప్రధాన కార్యదర్శికి పంపారు. బెంగళూరు అభివృద్ధి శాఖను కృష్ణ బైరేగౌడకు కేటాయించడమే ఈ మొత్తం రాజీనామా డ్రామాకు కారణమైంది.

# హైదరాబాద్‌లో ఎబోలా కలకలం




మొదటిపేజీ తరువాయి - ఒకే అంతర్జాతీయ విమానంలో హైదరాబాద్‌కు చేరుకున్నట్లు వెల్లడి కావడంతో, సదరు విమానంలో ప్రయాణించిన ఇతర ప్రయాణికుల వివరాలను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.కాగా, అంతకుముందు గురువారం నాడు సూడాన్ నుంచి ఇథియోపియా మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న 30 ఏళ్ల వ్యక్తిని విమానాశ్రయ వైద్య బృందం గుర్తించింది. థర్మల్ స్క్రీనింగ్‌లో అతనికి 100 డిగ్రీల జ్వరం ఉన్నట్లు తేలింది. ఇటీవల ఎబోలా ప్రభావిత దేశాలైన ఉగాండా, దక్షిణ సూడాన్‌లలో అతడు పర్యటించినట్లు సమాచారం అందడంతో, అధికారులు ముందుజాగ్రత్తగా అతడిని గాంధీ ఆసుపత్రిలోని ఐసోలేషన్ వార్డుకు తరలించారు.ప్రస్తుతం ఆ ముగ్గురి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, ఎబోలా తీవ్రతను సూచించే రక్తస్రావం, వాంతులు వంటి లక్షణాలు ప్రస్తుతానికి ఎవరిలోనూ కనిపించడం లేదని వైద్యులు స్పష్టం చేశారు. బాధితుల నుంచి సేకరించిన నమూనాలను తుది నిర్ధారణ పరీక్షల నిమిత్తం పూణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవీ)కి పంపారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖాధికారులు భరోసా ఇచ్చారు. పూణె నుంచి వచ్చే నివేదికల ఆధారంగా తదుపరి కార్యాచరణ ఉంటుందని వారు వెల్లడించారు.

## మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలి



మొదటిపేజీ తరువాయి - కొండపల్లి బొమ్మల తయారీకి ఈ తెల్ల పొనికి కర్రనే ఉపయోగిస్తారు. ఈ అరుదైన మొక్కను పవన్ కల్యాణ్ తన తల్లి అంజనా దేవికి అంకితం ఇస్తూ నాటడం విశేషం.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు ఒక బహిరంగ విజ్ఞప్తి చేశారు. "మనకు జన్మనిచ్చిన తల్లిపై ప్రేమతో, గౌరవంతో ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరిట కనీసం ఒక్క మొక్కనైనా నాటాలి. మనమంతా కలిసికట్టుగా పచ్చదనాన్ని పెంచి, పర్యావరణాన్ని కాపాడుకుందాం" అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అడవుల శాతాన్ని, పచ్చదనాన్ని భారీగా పెంచే లక్ష్యంతో పవన్ అత్యంత ప్రతిష్టాత్మకమైన 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఒక భారీ టార్గెట్‌ను నిర్దేశించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 2.5 కోట్ల విత్తన బంతులను సిద్ధం చేసి పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ విత్తన బంతులను అటవీ ప్రాంతాలు, బంజరు భూములు, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో చల్లడం ద్వారా సహజసిద్ధంగా అడవుల పునరుత్పత్తి జరిగేలా ప్లాన్ చేశారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలన్నా, పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్నా ఇలాంటి హరిత కార్యక్రమాలు అత్యంత కీలకమని పవన్ నొక్కి చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ పచ్చని ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు.

# హైదరాబాద్ జనాభా కోటిన్నర!



మొదటిపేజీ తరువాయి - నమోదవుతున్నాయి. 90 శాతం ఇళ్లలోనే 1.3 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఆ లెక్క ఆధారంగా వంద శాతం సర్వే పూర్తయితే జనాభా కోటిన్నర వరకు ఉండే అవకాశం ఉంది. 90 శాతం ఇళ్లలో 5 శాతం వరకు తాళం వేసినవి ఉన్నాయి. జూన్ 9న సర్వే గడువు పూర్తవుతుంది. ఈ సమయంలో తాళం వేసి ఉన్న ఇళ్లను మరోసారి సర్వే చేయాలని ప్రధాన జనగణన అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు.మొదటిదశ జనగణన మే 11న మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 45 లక్షల ఇళ్ల వరకు జనగణన నమోదు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న 300 డివిజన్లను యూనిట్‌గా తీసుకుని హైదరాబాద్ నగరంలో జనాభాను లెక్కిస్తున్నారు. మొత్తం 20 వేల హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లుగా విభజించి ఇంటింటికి సర్వే చేస్తున్నారు. ఎన్యుమరేటర్స్ ఇప్పటివరకు 41 లక్షల ఇళ్లను సందర్శించారు. అయితే ఆయా హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లో మరో 10 శాతం ఇళ్లను సర్వే చేయాల్సి ఉంది.ఒక అంచనాగా 45 లక్షల ఇళ్లు ఉండవచ్చని, వాటిలో కోటిన్నర జనాభా ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఒక కుటుంబం వివరాలను రెండుసార్లు నమోదు చేయడం, సంబంధించిన విషయాలను తప్పులుగా రాయడం వంటివి సరిచేస్తే జనాభా సంఖ్య మారుతుంది. ఫిబ్రవరి 2027లో జరగబోయే రెండోదశ జనగణనలో పూర్తి జనాభా లెక్క తెలుస్తుందని అధికారులు చెబుతున్నారు.ఐదు శాతానికి పైగా జనాభా ఉదయాన్నే ఉద్యోగాలకు వెళ్లి, రాత్రికి ఇంటికి చేరుకుంటారు. మూతపడ్డ ఇళ్లు జూన్ 3వ వరకు 5.42 శాతం ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనికోసం బ్లాకుల వారీగా వారి ఇళ్లను ఉదయాన్నే సందర్శించాలి. అవసరమైతే సాయంత్రం వరకు కూడా సర్వే చేయాలి. ప్రతి కుటుంబం వివరాలు నమోదు కావాల్సిందేనని ఉన్నతాధికారులు ఎన్యుమరేటర్స్‌కు చెప్పారు. జనాభాలో గ్రేటర్ నగరంలో 3 కార్పొరేషన్ల జనాభాలో జీహెచ్‌ఎంసీ ముందు వరుసలో ఉంది. ఇప్పటికే ఇక్కడ 55 లక్షల జనాభాని లెక్క తెలిసింది. ఆ తర్వాత స్థానంలో సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లు ఉన్నాయి. కానీ కంటోన్మెంట్‌లో మాత్రం జనగణన నత్తనడకన సాగుతోంది.కొందరు ఇంటి యజమానులు ఎన్యుమరేటర్స్‌కు సహకరించడం లేదు. వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోగా, ఎందుకంటూ వారినే ప్రశ్నిస్తున్నారు. దీంతో వివరాలు నమోదు చేసుకునే క్రమంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సెల్ఫ్ ఎన్యుమరేట్ చేసుకున్న వారు ఐడీ నంబర్ చెప్పేసరికి నిమిషాల వ్యవధిలోనే ప్రక్రియ పూర్తవుతోంది. ఇంటింటా తిరిగే ఎన్యుమరేషన్ సిబ్బందికి సహకరించాలని సెన్సెస్ ఉన్నతాధికారులు కోరుతున్నారు.రాష్ట్రంలో మిగతా చోట్ల కూడా జనగణన జరుగుతోంది. అయితే పలుచోట్ల సిబ్బందికి విచిత్ర పరిస్థితులు ఎదురవుతున్నాయి. నల్గొండ జిల్లా మేళ్లచెరువు మండలంలోని ఓ గ్రామంలో బైకు, కారు ఇంటి ముందే ఉన్న తమవి కాదని చెప్పారు. ఇంటి గురించి అడగ్గా 8 గదులున్నా మూడో, నాలుగో రాసుకోండని చెప్పారు. మరో ఇంటి వారైతే ల్యాప్‌టాప్ ఉన్న, కంపెనీదని చెప్పారు. టీవీ ఉన్న అది పనిచేయట్లేదన్నారు. గ్యాస్‌పొయ్యి ఉన్నా కట్టెల పొయ్యి అని రాయాలని కోరారు.

యువతరం న్యూస్ The Voice of youth

శనివారం 06-06-2026

## ఓటర్ మ్యాపింగ్ పక్రియ వేగవంతం చెయ్యాలి

సచివాల సిబ్బంది సమయపాలన పాటించాలిలి

తాసిల్దార్ ఉమారాలు



కొత్తపల్లి జూన్ 5 యువతరం న్యూస్ : ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని బి ఎల్ ఓలకు కొత్తపల్లి మండల తాసిల్దార్ ఉమారాణి సూచించారు.ఆమె శుక్రవారం మండల పరిధిలోని నందికుంట గ్రామ స్వర్ణ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీలో సిబ్బంది హాజరు శాతం, మరియు ఇతర రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో ఎలాంటి తప్పులకు తావులేకుండా ఓటర్ లిస్టులో మ్యాపింగ్ చెయ్యాలని బిఎల్ఓ లకు సూచించారు. నిర్ణీత సమయంలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సచివాల సిబ్బంది సమయపాలన పాటించాలని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు.అనంతరం సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కృష్ణారెడ్డి పంచాయతీ సెక్రెటరీ పార్థసారథి మరియు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 9న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, రాస్తారోకో

డీజిల్. పెట్రోల్. వంట గ్యాస్. ఎరువుల. ధరలు తగ్గేంతవరకు పోరాటం ఆగదు ::

సిపిఐ. సిపిఎం. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ




నంద్యాల ప్రతినిధి జూన్ 5, యువతరం న్యూస్:- పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు చౌడప్ప సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల ముగియగానే ప్రజల నెత్తిన డీజిల్, వంట గ్యాస్ ధరలను భారీగా పెంచి వేయడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ ధరలు పెరుగుదల వలన అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకొని మనదేశంలో సమురు నిలవలు తగ్గిపోయాయని అందువల్లనే పెంచాల్సి వస్తుందని సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించడం దుర్మార్గమని, ధరలు తగ్గేంత వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పోరాటం ఆగదని హెచ్చరించారుఈ కార్యక్రమంలో సిపిఐ. సిపిఎం. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులుకే.యం.డి గౌస్. మురళి. రాంబాబు. లక్ష్మీదేవి. వెంకట లింగం. రియాజ్. మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ. సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

'హరితాంధ్ర' కార్యక్రమంలో మొక్కలు నాటిన మంత్రి ఫరూక్

భావితరాల భద్రత కోసమే 'హరితాంధ్ర' .. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చిన మంత్రి ఎన్ఎండి ఫరూక్




నంద్యాల ప్రతినిధి జూన్ 05, యువతరం న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం (జూన్ 5) మహానంది రోడ్డులోని 10.90 ఎం ఎల్ డి సామర్థ్యం గల రక్షిత నీటి సరఫరా కేంద్రం (ఫిల్టర్ బెడ్స్) ప్రాంగణంలో "హరితాంధ్ర కార్యక్రమం 2026-2027" ను ఘనంగా నిర్వహించారు. ఈ పర్యావరణ పరిరక్షణ మరియు మొక్కలు నాటే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ "ప్రకృతి స్ఫూర్తితో - వాతావరణ రక్షణకై - భవిష్యత్తు భద్రత కోసం" ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ద్వారానే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని, కాలుష్య రహిత సమాజ స్థాపనకు మరియు భావితరాల మనుగడకు ప్రతి పౌరుడు మొక్కలు నాటడాన్ని ఒక ఉద్యమంగా చేపట్టాలని కోరారు. అనంతరం ఆయన అధికారులతో మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రక్షిత నీటి సరఫరా కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , ఎమ్మార్వో శ్రీనివాసులు, ఫుడ్ కమిటీ మెంబర్ విశ్వనాథరెడ్డి, డిలీట్ హోటల్ అధినేత ఫిరోజ్ మరియు ప్రజా ప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దవడుగూరులో వైభవంగా సాగుతున్న భూ రీసర్వే

తహశీల్దార్ ఉషారాణి పరిశీలన..!!



పెద్దవడుగూరు, జూన్ 05. యువతరం న్యూస్ : మండలంలోని వీరన్నపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను గురువారం తహశీల్దార్ ఉషారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలను, రికార్డులను ఆమె నిశితంగా తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక లోపాలు, తప్పులు దొర్లకుండా అత్యంత పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా, నిర్దేశిత గడువులోగా పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బందితో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్ పూర్తిగా నయం చేయవచ్చు: డాక్టర్ రాజేష్ గౌడ్




కర్నూలు ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్ : క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చని హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్నూలులోని శివసాయి పాలీక్లినిక్‌లో క్యాన్సర్ వ్యాధిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్సకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. దీంతో క్లిష్టమైన క్యాన్సర్ శస్త్రచికిత్సలను కూడా తక్కువ సమయంలో, అధిక విజయవంతమైన ఫలితాలతో నిర్వహించే అవకాశం ఏర్పడిందన్నారు. అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలైన రోబోటిక్ శస్త్రచికిత్స (రోబోటిక్ సర్జరీ ) మరియు ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ (ఫ్లూరెసెన్స్ గైడెడ్ సర్జరీ ) ద్వారా రోగులకు మెరుగైన చికిత్స అందుతోందని వివరించారు. ఈ ఆధునిక విధానాల వల్ల శస్త్రచికిత్సలో ఖచ్చితత్వం పెరగడంతో పాటు రోగులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ చికిత్సలో రోబోటిక్ శస్త్రచికిత్స ఎంతో మంచి ఫలితాలు ఇస్తోందని డాక్టర్ రాజేష్ గౌడ్ తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## మండలంలో 'నవచేతన' బాల్యారంభ అభివృద్ధి స్క్రీనింగ్ శిక్షణ




బండి ఆత్మకూరు, జూన్5, యువతరం న్యూస్:- ఐసిడిఎస్ సూపర్ వైజర్ టి. రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'నవచేతన' బాల్యారంభ అభివృద్ధి (ఈసీడీ) స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు జెడ్పీహెచ్ఎస్‌లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ పద్మావతమ్మ,బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. భావనా రెడ్డి హాజరై చిన్నారుల అభివృద్ధిలో ఏర్పడే ఆలస్యాలను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో అవసరమైన సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భధారణ నుంచి రెండేళ్ల వయస్సు వరకు ఉండే తొలి 1,000 రోజులు చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైనవని వివరించారు. ఈ దశలో సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, స్పందనాత్మక సంరక్షణ, ప్రారంభ అభ్యసన అవకాశాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. 'నవచేతన' మొబైల్ యాప్ ద్వారా 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల అభివృద్ధి స్థితిని అంచనా వేయవచ్చని తెలిపారు. పిల్లలలో స్థూల చలన నైపుణ్యాలు, సూక్ష్మ చలన నైపుణ్యాలు, భాషా అభివృద్ధి, జ్ఞాన వికాసం, సామాజిక--భావోద్వేగ అభివృద్ధి వంటి అంశాలను పరిశీలించి అభివృద్ధి ఆలస్యాలను ముందుగానే గుర్తించే విధానంపై మరియు అభివృద్ధి మైలురాళ్ల ప్రాముఖ్యత గురించి డాక్టర్ భావన రెడ్డి అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అలాగే వయస్సుకు అనుగుణంగా స్క్రీనింగ్ నిర్వహణ, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన పిల్లలను గుర్తించి సంబంధిత సేవలకు అనుసంధానం చేయడం, తల్లిదండ్రులకు సరైన మార్గదర్శకత్వం అందించడం వంటి అంశాలపై సూపర్వైజర్ రమాదేవి శిక్షణ ఇచ్చారు. ప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, నవచేతన కార్యక్రమం ద్వారా అభివృద్ధి సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి చిన్నారుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటునందించవచ్చని తాహసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని 48 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బందికి బయో మెడికల్ వ్యార్థల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం







కర్నూలు ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్ : గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బందికి బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపు డబ్బాలో శరీర అవశేషాలు, రక్తంతో కలుషితమైన వ్యర్థాలు, ఎరుపు డబ్బాలో ప్లాస్టిక్ బయోమెడికల్ వ్యర్థాలు, తెలుపు డబ్బాలో సూదులు మరియు ఇతర పదునైన వస్తువులు, నీలం డబ్బాలో గాజు వ్యర్థాలు వేయాలని అధికారులు వివరించారు. అలాగే తెలుపు రంగు షార్ప్స్ కంటైనర్‌లో వన్ పర్సెంట్ హైపోక్లోరైట్ ద్రావణం ఉండేలా చూడాలని సూచించారు. అనంతరం శానిటేషన్ సిబ్బందిని ఒక్కొక్కరిని పిలిచి వివిధ రకాల వ్యర్థాలను చూపించి అవి ఏ రంగు డబ్బాలో వేయాలో ప్రశ్నించి వారి అవగాహనను పరీక్షించారు. విధులు నిర్వహించే సమయంలో ముఖం, ముక్కు, కళ్లను చేతులతో తాకరాదని, పని పూర్తయిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కొని అనంతరం భోజనం చేయాలని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. బయోమెడికల్ వ్యర్థాల సక్రమ నిర్వహణ ద్వారా సంక్రమణ వ్యాధులను నివారించవచ్చని, వ్యక్తిగత భద్రతా పరికరాలను తప్పనిసరిగా ఉపయోగించాలని, ఆసుపత్రి పరిశుభ్రత కోసం ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ పి. పద్మజ, డిప్యూటీ సీ.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ వి. పద్మజ, అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్స్ సావిత్రి భాయ్ , శ్రీ గౌరి ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ టి.సంపత్ మరియు వైద్య అధికారులు, శానిటేషన్ సూపర్‌వైజర్లు మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం





ఆరోగ్యమే మహాభాగ్యం - ప్రజలందరూ యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలి.

జిల్లా లోని 4 లక్షల 62 వేల మంది ప్రజలు యోగా చేయాలిని లక్ష్యం.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి.

కర్నూలు ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్: యోగాంధ్ర భాగస్వామ్యం తో జిల్లాలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం / యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, యోగా అసోసియేషన్ ల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రజలందరూ ప్రతిరోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరారు. ఆ లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 200 మంది మాస్టర్ యోగ ట్రైనర్స్ కు ఈనెల 6 , 7 తారీకులలో 10 మంది యోగ గురువులచే జిల్లా కేంద్రంలో యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని , ఈ 200 మాస్టర్ ట్రైనర్స్ 8వ తారీఖు నుండి 12వ తారీకు వరకు మండల కేంద్రాలలో 11,400 మంది యోగా ట్రైనర్స్ కు శిక్షణ ఇస్తారని ఏ తరువాత వీరు గ్రామస్థాయిలోని ప్రజలకు యోగా శిక్షణ ఇస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా 4 లక్షల 62 వేల మంది యోగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా కార్యాచరణ ఉంటుందని తెలియజేశారు. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న దేవాలయాల లో 6 చోట్ల 500 మంది తో ప్రశాంతంగా ఉన్న ప్రదేశాలలో యోగ కార్యక్రమం జరపాలని ఆదేశించారు.అలాగే పర్యాటక ప్రదేశాము ఓర్వకల్లు లో ఈ నెల 17న , కర్నూలు పట్టణ కొండారెడ్డి బురుజు పై 18న కూడా యోగ ప్రదర్శన జరపాలని ఆదేశించారు. థి మాటిక్ యోగ లో భాగంగా 500 మంది పారిశుద్ధ శ్రామికులతో యోగా కార్యక్రమం నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ రకాల విభాగాలలో యోగ పోటీలు కూడా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. జూన్ 21న కర్నూలు లో వెయ్యి మందికి పైగా యోగాలో పాల్గొనేలాగా చర్యలు తీసుకోవాలని , జిల్లా లో మిగిలిన వారు రెవిన్యూ డివిజన్ , మండల మరియు గ్రామ స్థాయిలో ఎక్కడివారు అక్కడ యోగ కార్యక్రమం నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మాస్టర్స్ ట్రైనర్స్ దగ్గర నుండి గ్రామస్థాయి ప్రజల వరకు అందరిని అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. యోగ చేయడానికి కావలసిన స్థలము , త్రాగునీరు లాంటి మౌలిక సదుపాయాలు అధికారులు కల్పించాలని ఆదేశించారు. అందరూ సమన్వయంతో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కర్నూలు జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి విధివిధానాలు , అధికారుల బాధ్యతలు సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ వివరించారు. ఈ సమావేశానికి యోగ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ అమర్నాథ్ , జడ్పీ సీఈవో వెంకటరమణారెడ్డి , సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ , డెప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ , డి ఈ ఓ నాగరాజు , ఎస్ఎస్ఏ ఏపీసి లోకరాజు , ఎండోమెంట్ ఏసి సుధాకర్ రెడ్డి , డి పి ఓ భాస్కర్ , మెప్మా పి డి శ్రీనివాసులు , రీజనల్ టూరిజం అధికారి లక్ష్మీనారాయణ , రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి , కోశాధికారి విజయ్ కుమార్ , సీనియర్ యోగ గురువు బి టి జయలక్ష్మి , ఆయుష్ డాక్టర్ ప్రసాద్ , సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక ,ట్రైబల్ వెల్ఫేర్ డి డి సురేష్ , డి ఏస్ డి ఓ భూపతి , డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి , ఆర్ ఐ ఓ లాలెప్ప , డి ఎస్ ఓ రాజా రఘువీర్ , డ్వామా పిడి నరసింహ రెడ్డి , మైనారిటీ వెల్ఫేర్ హాస్టల్స్ కోఆర్డినేటర్ , ఆర్ట్ ఆఫ్ లివింగ్ , పతంజలి, యోగాంధ్ర కోర్డినేటర్ లు, క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అక్తర్ భాను పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పాణ్యం మండలం లో వైఎస్సార్సీపీ నిరసన






కర్నూల్ ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్: పాణ్యం నియోజకవర్గం పాణ్యం మండలం, పాణ్యం టౌన్ లోని దివంగత నేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టో, సూపర్ సిక్స్ హామీల ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పటికీ అమలు కాలేదని కాటసాని రామభూపాల్ రెడ్డి విమర్శించారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, 50 ఏళ్లకే పెన్షన్ వంటి ప్రధాన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం జొన్నల కొనుగోలు విషయంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని విమర్శించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని చెప్పుకునే నాయకులు ప్రజల మధ్యకు వెళ్లి అడిగితే అసలు నిజం తెలుస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలిసి ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేశారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని ఆరోపించారు."బాబు ష్యూరిటీ -- భవిష్యత్తుకు గ్యారెంటీ కాకుండా బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ"గా మారిందని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలోనే రైతులు, మహిళలు, పేదలకు సంక్షేమ ఫలాలు అందాయని గుర్తు చేశారు. 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటి వద్దే సేవలు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ గారిదేనని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజలను మోసం చేసిన వారికి తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని కాటసాని రామభూపాల్ రెడ్డి హెచ్చరించారు. త్వరలో టిడిపి నాయకులు సైకిల్ యాత్ర చేస్తారు ప్రజలు వారిని ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రశ్నించాలని తెలిపిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాణ్యం మండల నాయకులు, అనుబంధ విభాగాలలో వివిధ హోదాలలో ఉన్నవారు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం"

కర్నూలు ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన ఆదేశాల మేరకు, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు రామకృష్ణ చెప్పిన సూచనాల మేరకు, శుక్రవారం ఉదయం 9:00 గంటలకు బి క్యాంపులో, సిల్వర్ జూబ్లీ కాలేజీ ఎదురుగా గర్ల్స్ హైస్కూల్ వద్ద అమ్మ పేరుతొ ఒక మొక్క నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలొ బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడు సునీల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గీతామాధురి మరియు ఎక్స్.ఎం ఎల్ ఏ మురళీ కృష్ణ డైరెక్టర్ మురళీ నాయుడు జిల్లా జి ఎస్ గొందిపర్ల మాలతి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

# రెవెన్యూ, మౌలిక వసతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి






"ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమంతో ప్రజలకు మెరుగైన సేవలు.

అందిన 835 అర్జీలలో 278 పరిష్కారం మిగిలిన వాటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు.

భూ వివాదాల పరిష్కారంలో పారదర్శకతకు ప్రాధాన్యం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.

కర్నూలు ప్రతినిధి జూన్ 05 యువతరం న్యూస్ : ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం, రెవెన్యూ పరిపాలనలో పారదర్శకతను పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన "ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు, సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. శుక్రవారం కర్నూలు నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఒక నెల -- ఒక నియోజకవర్గం -- నాలుగు పర్యటనలు" పాణ్యం నియోజకవర్గం నాల్గవ పర్యటన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, స్థానిక పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., కార్యక్రమంలో అందుతున్న ఫిర్యాదుల్లో అధిక శాతం రెవెన్యూ సంబంధిత సమస్యలేనని, ముఖ్యంగా భూముల విస్తీర్ణంలో వ్యత్యాసాలు, హద్దుల వివాదాలు, భూ రికార్డుల సమస్యలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, ప్రజలకు పూర్తి న్యాయం జరిగేలా సంబంధిత భూయజమానులు, అర్జీదారులకు నోటీసులు జారీ చేసి సమగ్ర విచారణ చేపడుతున్నామని, అవసరమైతే పునఃసర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పాణ్యం నియోజకవర్గంలో కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి కల్లూరు, ఓర్వకల్లు మండలాలు మరియు కర్నూలు నగరంలోని 16 వార్డుల పరిధిలో మొత్తం 835 ఫిర్యాదులు అందాయని, వాటిలో 278 సమస్యలను ఇప్పటికే పరిష్కరించగా, మరో 557 ఫిర్యాదులు వివిధ శాఖల స్థాయిలో పరిష్కార ప్రక్రియలో ఉన్నాయని వెల్లడించారు. పరిష్కరించిన అర్జీలు, పురోగతిలో ఉన్న అర్జీల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచామని, అర్జీదారులు తమ దరఖాస్తుల స్థితిని సులభంగా తెలుసుకునే విధంగా ప్రత్యేక సమాచార ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అప్పటికప్పుడు పరిష్కరించగలిగే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, కొంత సమయం అవసరమయ్యే సమస్యల విషయంలో వాటి పరిష్కార గడువును ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే రోడ్లు, కాలువలు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన వినతులు కూడా అధికంగా వస్తున్నాయని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు వెంటనే పంపిస్తూ, నిర్దిష్ట గడువులో నాణ్యమైన పరిష్కారం అందించేందుకు అధికారులు కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల సదస్సులో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అందులో భాగంగా "ఒక్క నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారని తెలిపారు. ఆ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో తొలి నియోజకవర్గంగా పాణ్యం ఎంపిక కావడం విశేషమన్నారు. ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని అందిన ఫిర్యాదుల్లో 70 నుంచి 80 శాతం వరకు రెవెన్యూ శాఖకు సంబంధించినవేనని, ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ-సర్వేలో ఏర్పడిన లోపాలు, భూ రికార్డుల వ్యత్యాసాల కారణంగా భూ సంబంధిత సమస్యలు అధికంగా వచ్చాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారులు అత్యంత బాధ్యతతో, సానుభూతితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఏదైనా సమస్యను వెంటనే పరిష్కరించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాలను, నిబంధనలను, తదుపరి చర్యలను అర్జీదారులకు స్పష్టంగా వివరించాలని కోరారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, కర్నూల్ ఆర్ డి ఓ సందీప్ కుమార్, కర్నూల్ నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేష్, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పచ్చదనం కోసం అడుగు ప్రాణదానం

# కోసం చేయూత యాడికిలో ఘన వేడుకలు




















పర్యావరణ పరిరక్షణకు యాడికి ప్రజల మద్దతు

భారీ ర్యాలీ, రక్తదాన శిబిరం విజయవంతం

యాడికి, జూన్ 5 యువతరం న్యూస్) ; యాడికి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాడికి గ్రామంలో గురువారం పర్యావరణ పరిరక్షణ, ప్రాణదానం అనే ద్వంద్వ లక్ష్యాలతో భారీ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించారు. యాడికి గ్రామంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయం ఎదురుగా ఏడు స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం ఎమ్మార్వో కార్యాలయం నుంచి శ్రీ శివలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయం వరకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో యువత, విద్యార్థులు, మహిళలు, ఆశా కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొని పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేశారు. "ఒక్క వ్యక్తి ఒక మొక్క", "మొక్కను నాటుదాం భవిష్యత్తును కాపాడుదాం" వంటి నినాదాలతో గ్రామంలో అవగాహన కల్పించారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువత ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా అవసరమైన వారికి ప్రాణదానం చేయవచ్చని, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని నిర్వాహకులు తెలిపారు. తాడపత్రి సేవా బ్లడ్ సెంటర్ సిబ్బంది శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించి రక్త సేకరణ చేపట్టారు. కార్యక్రమం అనంతరం కోన రోడ్డులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు. భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి మామిడి, అల్లనేరేడు వంటి పండ్ల మొక్కలను అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచాలని నిర్వాహకులు సూచించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని చెట్టుగా పెంచితే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఈఓ, గొర్తి రుద్రమనాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు, గ్రామ పెద్దలు, యువతి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం ప్రాణదానం, మొక్కల పెంపకం భవిష్యత్‌కు వరం" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం యాడికి గ్రామంలో విశేష ఆదరణ పొందింది ఈ కార్యక్రమం అంతా దివ్య ఎన్విరాన్మెంటల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది మండల కేంద్రమైన యాడికిలో 'మే ఐ హెల్ప్ యు' ఫౌండేషన్‌తో పాటు పలు స్వచ్ఛంద సంస్థల (ఎన్జీవో) సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన సదస్సు అత్యంత విజయవంతంగా జరిగింది. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు నిర్వహించిన ఈ సదస్సుతో బాధ్యతగా రక్తదానం మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పూనుకోవడం ఈ వినూత్న కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోర్తి రుద్రం నాయుడు, జుటూరు రజాక్, అమలినేని కులశేఖర్ నాయుడు , దానిని నరసింహ చౌదరి,'మే ఐ హెల్ప్ యు' ఫౌండేషన్ అధ్యక్షుడు బండారు బాలకృష్ణ, రెయిన్బో ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు కే. శారద, దివ్య ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు బండారు ధనుంజయ, అమృత ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, హర్షిని ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు కాయపాటి నరేష్ యాదవ్, మేఘన ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు పటాన్ ఫరూక్,నాగలక్ష్మి, రామేశ్వరయ్య ఆచారి, రాఘవ ఆచారి, ఫాతిమా, శైలజ, సావిత్రి, రజియా తదితర ఎన్జీవో ప్రతినిధులతో పాటు స్థానిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## కర్నూలు మెడికల్ కాలేజీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు






కర్నూలు ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కర్నూలు మెడికల్ కాలేజీ లో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ . పి . చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య విద్యార్థులు కలిసి మెడికల్ కాలేజీ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. కార్యక్రమంలో మాట్లాడిన డాక్టర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకంతో పాటు పర్యావరణహిత జీవన విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే కర్నూలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిశుభ్రమైన పర్యావరణం ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణ ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ . కె . చిట్టీ నరసమ్మ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు సమాజంలో ఆరోగ్య అవగాహనతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమం అనంతరం డాక్టర్ పి. చంద్రశేఖర్ వైద్యులతో సమావేశమై కళాశాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో మొక్కలు నాటె కార్యక్రమం



కర్నూలు ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్: జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టు ఆవరణలో మొక్కల నాటకం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా జడ్జి జి. కబర్ధి మరియు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సూచనల మేరకు శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాంతీయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ హితం కోసం ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు. విద్యార్థి దశ నుంచే పిల్లల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీనారాయణ, పవన్ కుమార్, ఎన్జీవో ప్రతినిధులు వెంకటేశ్వర్లు, రమేష్, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి





అమడగూరు జూన్ 5 ( యువతరం న్యూస్) : అమడగూరు మండలం తుమ్మల గ్రామపంచాయతీ పచివాలయంలో నిర్వహించిన "అమ్మ పేరుతో ఒక మొక్క" కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింత శరత్ కుమార్ రెడ్డి బిజెపి మండల కన్వీనర్ రామిశెట్టి వేమనారాయణ, పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,12 సంవత్సరాల పాలనలో అనేక సంక్షేమ పథకాలు దేశంలోని ప్రతి ఇంటికి చేరాయని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కారణంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఇంటింటికి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు దేశాయి జయ చంద్ర రెడ్డి, ఇందుకూరి సురేందర్ రెడ్డి, అమడగూరు మండల అధ్యక్షులు వేమనారాయణ, అమడగూరు బీజేవైఎం,అధ్యక్షుడు హరీష్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి, మండల ఎంపీడీవో, ఎం శకుంతల, ఇఓ ఆర్ డి రాజశేఖర్,ఇతర ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేడు మిడుతూరులో పెద్దవడుగూరు మండల టీడీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



పెద్దవడుగూరు, జూన్ 05 యువతరం న్యూస్ : మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులతో నేడు (శనివారం) ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించనున్నారు. తాడిపత్రి మాజీ శాసనసభ్యులు జె.సి. ప్రభాకర్ రెడ్డి గారి అధ్యక్షతన జూన్ 6వ తేదీ ఉదయం 10.00 గంటలకు మిడుతూరు సమీపంలోని బ్లూ మూన్ హోటల్‌లో ఈ సమావేశం జరగనుంది.మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన రేషన్ స్టోర్ డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని పెద్దవడుగూరు మండల తెలుగుదేశం పార్టీ కమిటీ ఒక ప్రకటనలో కోరింది. పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు సమాచారం.

# ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లో మెరిసిన జడ్పీహెచ్ఎస్ పినపాక విద్యార్థిని



భద్రాద్రి ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని జడ్పీహెచ్ఎస్ పినపాక పాఠశాలకు చెందిన విద్యార్థి కోణా ప్రతీకా చౌదరి జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం ( ఎన్.ఎం.ఎం.ఎస్ ) స్కాలర్‌షిప్‌కు ఎంపిక అయింది .ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాల నుంచి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.విద్యార్థి 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రూ.12,000 చొప్పున స్కాలర్‌షిప్ పొందేందుకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి తెలిపారు. విద్యార్థిని సాధించిన ఈ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విజయం సాధించిందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే ఉన్నత విజయాలు సాధించగలరని ఈ ఫలితం నిరూపించిందన్నారు.ఈ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - ఎంపీడీఓ తేజోత్స్న



పామిడి, జూన్ 5 యువతరం న్యూస్: పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ తేజోత్స్న పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని సొరకాయలపేట గ్రామంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, మొక్కలు నాటారు. అనంతరం మొక్కలకు నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ తేజోత్స్న మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో వేగంగా పెరుగుతున్న కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ భూతాపం వంటి సవాళ్లను ఎదుర్కోవాలంటే వృక్షోత్పత్తి ఒక్కటే మార్గమన్నారు. చెట్ల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక ఉద్యమంగా చేపట్టాలని కోరారు. ప్రకృతిని మనం రక్షిస్తే.. ఆ ప్రకృతి మన భావితరాలకు మెరుగైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవన విధానాన్ని తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేఖ, కో-ఆప్షన్ మాజీ సభ్యులు అబ్దుల్ ఖాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ కుల్లాయప్ప, స్థానిక నాయకులు, గ్రామ ప్రముఖులు వీరారెడ్డి, భార్గవ, రఘురాముడు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు 'నారీ యాప్' భరోసా ఇక ప్రతి రూపాయికీ పక్కా లెక్క!





పామిడి, జూన్ 5 యువతరం న్యూస్ : ఇక నుంచి డ్వాక్రా మహిళలకు తమ ఆర్థిక లావాదేవీల్లో ప్రతి రూపాయి లెక్క స్పష్టంగా తెలుస్తుందని డీఆర్డీఏ ఏపీడీ రాధారాణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సరస్వతీ విద్యా మందిరంలో డ్వాక్రా సంఘాల సభ్యులకు 'మన డబ్బులు - మన లెక్కలు అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నూతనంగా ప్రవేశపెట్టిన 'నారీ యాప్ పనితీరు, ఉపయోగాలను మహిళలకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో కలిసి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్లకార్డులతో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం ప్రత్యేకాధికారి రవీంద్రబాబు, శ్రీనిధి ఏజీఎం దయాసాగర్, ఏపీఎం నల్లప్ప, సీసీలు, ఆనిమేటర్లు మరియు పెద్ద సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం చేయవద్దు నష్టపోవద్దు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

## సీఐ శివశంకర్ నాయక్




పామిడి, జూన్ 5 (యువతరం న్యూస్): ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అకృత్యాల పట్ల బాలబాలికలు, యువతులు, మహిళలు నిర్లక్ష్యంగా ఉండి నష్టపోవద్దని సీఐ శివశంకర్ నాయక్ సూచించారు. స్థానిక సరస్వతీ విద్యా మందిరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళలు, బాలబాలికల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లల స్మార్ట్‌ఫోన్ వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులను ఎట్టిపరిస్థితుల్లోనూ ఓపెన్ చేయకూడదని హెచ్చరించారు ఎవరికీ ఓటీపీ లు చెప్పకూడదు.ఆన్‌లైన్ రుణాల జోలికి వెళ్లొద్దు.పిల్లలు జూదాలు, మాదకద్రవ్యాల (డ్రగ్స్) బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' యాప్ ప్రతి ఒక్కరూ తమ మొబైల్స్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఇలాంటి భద్రతా యాప్‌లపై పిల్లలకు అవగాహన కల్పించడం ఎంతో అవసరం.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రాఘవేంద్రప్ప, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా, పీ.కొత్తపల్లి సొసైటీ బ్యాంకు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఆనంద్ బాబు , బీజేపీ మండల అధ్యక్షుడు అంజి నాయక్, యువమోర్చా నాయకులు రైజింగ్ రాజశేఖర్ మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పర్యటనలు

## ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన నూతన రైతు బజార్ తనిఖీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటకం





అనకాపల్లి బ్యూరో ఇంచార్జ్ నేమాల హరి జూన్ 5 యువతరం న్యూస్: చోడవరం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన, పరిశుభ్రమైన వాతావరణం మరియు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా శాసనసభ సభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు వరుస కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన, నూతన రైతు బజార్ తనిఖీ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటకం కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలపై తన ప్రత్యేక శ్రద్ధను చాటిచెప్పారు. మొదటగా చోడవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆసుపత్రి ఆవరణ, పరిసర ప్రాంతాల పరిశుభ్రత, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు మరియు అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు మరియు వారి సహాయకులకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వైద్య రంగ అభివృద్ధికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం చోడవరం పట్టణంలోని నూతన రైతు బజార్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పరిశీలించారు. రైతులు తమ పంట ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునేలా ఆధునిక సౌకర్యాలతో రైతు బజార్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా తాగునీరు, పార్కింగ్, పరిశుభ్రమైన మార్కెట్ వాతావరణం వంటి అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం త్వరలోనే రైతు బజార్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ రైతు బజార్ ద్వారా రైతులకు న్యాయమైన ధరలు లభించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన కూరగాయలు, పంట ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చోడవరంలో మొక్కల నాటకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యా, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కట్టుబాటును చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. పచ్చదనం పెరిగితేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. ప్రతి తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యుడు, యువత మరియు ప్రజలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగగంగాధర్, తెలుగుదేశం టౌన్ పార్టీ అధ్యక్షుడు ఎర్రంశెట్టి చిన్న, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, డైరెక్టర్లు పప్పు శ్రీను, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలక మల్లి బాబు, కే కాలనీ పాఠశాల చైర్మన్ నేమాల హరి, బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్ గుమ్మాల సత్తిబాబు, యువ నాయకులు నౌడు సుధాకర్, సకురు కోటేశ్వరరావు, మాజీ వార్డ్ సభ్యుడు పట్నాల సంతోష్, కార్తికేయ వర్మ, అధికారులు, సిబ్బంది, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల 'చెక్ పవర్' రద్దు ఊహాజనితమే!

## ఉపసర్పంచ్ ల సంఘం మండల ఉపాధ్యక్షులు:అచ్చా నవీన్



భద్రాద్రి ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం ప్రచారంలో వాస్తవం లేదు.. అంతా అధికారుల సొంత విశ్లేషణలే! గతంలోనూ కొట్టిపారేసిన పంచాయతీరాజ్ శాఖ స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాలు భద్రం.. గ్రామీణ వర్గాల్లో ఆందోళన అవసరం లేదు. గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచుల ఆర్థిక అధికారాలను (చెక్ పవర్) రద్దు చేయబోతున్నారంటూ సాగుతున్న ప్రచారం కేవలం ఊహాజనితమేనని, ఇందులో ఎలాంటి వాస్తవికత లేదని పంచాయతీరాజ్ వర్గాల సమాచారాన్ని బట్టి స్పష్టమవుతోంది. స్థానిక స్వపరిపాలనలో కీలకమైన ఉప సర్పంచ్ పదవి ప్రాధాన్యతను తగ్గించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, సామాజిక మాధ్యమాల్లోనూ, కొన్ని రాజకీయ వర్గాల్లోనూ వస్తున్న వార్తలు కేవలం 'సృష్టింపబడినవి' మాత్రమేనని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలుతోంది.

**పాత ఊహాగానాలే మళ్లీ తెరపైకి..**

గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచుల మధ్య వచ్చే చిన్నపాటి సమన్వయ లోపాలను సాకుగా చూపి, కొంతమంది ఉన్నతాధికారులు గతంలోనూ ఇలాంటి ప్రతిపాదనలను తెరపైకి తెచ్చిన మాట వాస్తవమే. అయితే, ఆ సమయంలోనే పంచాయతీరాజ్ కార్యాలయం నుంచి స్పష్టమైన ప్రకటన వెలువడింది. ఉప సర్పంచుల అధికారాల తొలగింపు అనేది చట్ట విరుద్ధమని, అలాంటి ఆలోచనేదీ ప్రభుత్వం చేయడం లేదని అప్పట్లోనే అధికారికంగా స్పష్టం చేశారు. ఇప్పుడు మళ్లీ అదే పాత పల్లవిని, పాత ఊహాగానాలను కొందరు అధికారులు తమ సొంత విశ్లేషణలతో వార్తలుగా మలిచి గందరగోళం సృష్టిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**వ్యవస్థను మార్చడం అంత సులువు కాదు..**

ఒక చట్టబద్ధమైన వ్యవస్థ ద్వారా కల్పించిన ఆర్థిక అధికారాలను అంత తేలికగా జీవోలతో మార్చడం సాధ్యం కాదు. 2018 పంచాయతీరాజ్ చట్టం ద్వారా లభించిన ఈ హక్కును కాలరాయాలంటే చట్ట సవరణలు జరగాలి. ప్రస్తుతం అలాంటి చట్ట సవరణల ఫైలు ఏదీ ఉన్నత స్థాయిలో పరిశీలనలో లేదని సచివాలయ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం... స్థానిక సంస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగుతోంది తప్ప, ప్రజాప్రతినిధుల హక్కులను లాక్కొని అధికారులకు కట్టబెట్టే ప్రసక్తే లేదని స్పష్టమవుతోంది.

**ఆందోళన చెందాల్సిన పనిలేదు..**

గ్రామాల్లో అభివృద్ధి పనుల నిధులు, కార్మికుల వేతనాల చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప, ఉప సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన పత్రికా ప్రకటనలే దీనికి సజీవ సాక్ష్యం. కాబట్టి, ప్రస్తుతం జరుగుతున్న ప్రచారమంతా కేవలం ఊహాజనిత కథనాలేనని, ఉప సర్పంచుల చెక్ పవర్ యథాతథంగా కొనసాగుతుందని, గ్రామీణ ప్రజాప్రతినిధులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# ప్రజల మనసును గెలుచుకున్న మహిళా నాయకురాలు పాల్వంచ దుర్గ





## పినపాక బరిలో మూడో ప్రత్యామ్నాయం గా దుర్గ?

## ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన నేతగా గుర్తింపు

## వచ్చే జెడ్పిటిసి ఎన్నికలలో సత్తా చాటేం దుకు పక్కా వ్యూహాలతో ముందుకు...

## పార్టీలకు అతీతంగా పెరుగుతున్న ఆదరణ

భద్రాద్రి ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు: పినపాక నియోజకవర్గ రాజకీయాల్లో మాజీ జడ్పీటీసీ సభ్య రాలు పాల్వంచ దుర్గ పేరు రోజురోజుకు ప్రాధాన్యత సంతరించుకుంటోంది. అధికారంలో లేకపోయినా ప్రజా సేవనే లక్ష్యంగా తీసుకుని గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల మనసులను గెలుచుకుంటున్నారు. దీంతో పినపాక నియోజకవర్గ రాజకీయా ల్లో మణుగూరు మాజీ జడ్పీటీసీ సభ్యురా లు పాల్వంచ దుర్గ పేరు మూడో ప్రత్యా మ్నాయంగా వినిపిస్తోంది. ప్రజా సమస్య ల పరిష్కారంలో చురుకుగా వ్యవహరి స్తూ, నియోజకవ ర్గంలోని పలు అంశాల ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకు రాలిగా ఆమె గుర్తింపు పొందుతున్నారు. అధికారం లేకపోయినా ప్రజా సేవే పర మావధిగా ముందుకు సాగుతూ ప్రజల మనసులను గెలుచు కుంటున్న మహిళా నాయకురాలిగా మాజీ జడ్పీటీసీ సభ్య రాలు పాల్వంచ దుర్గ గుర్తింపు పొందుతున్నారు. రాజకీయ పదవులు లేకున్నా ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యల పరి ష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. నియోజ కవర్గంలోని గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారులు, విద్యు త్, తాగునీరు, భూ హక్కులు, సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారు. ప్రజల అవసరాలు, సమస్యలపై స్పందిస్తూ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల సమస్య లపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, వారి అభివృద్ధికి కృషి చేయడం ద్వారా ప్రజల ఆదరణ పొందుతున్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ, సమస్య వచ్చి న ప్రతిసారి ముందుండి స్పందించడం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తీసు కొచ్చింది. అధికారం అనేది ప్రజలకు సేవ చేయడానికి ఒక సాధనం మాత్రమేన ని, సేవ చేయాలనే సంకల్పం ఉంటే పద వులు అవసరం లేదని తన పనితీరుతో నిరూపిస్తూ పాల్వంచ దుర్గ ముందుకు సాగుతున్నారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ, సేవా కార్యక్రమాల ను విస్తరిస్తూ పినపాక నియోజకవర్గంలో ప్రభావవంతమైన మహిళా నాయకురా లిగా ఎదుగుతున్నారు. ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొం టున్న రహదారులు, విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారానికి పాల్వంచ దుర్గ నిరంతరం కృషి చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. కరకగూడెం మండలం లోని కన్నయ్యగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగారుగూడెం గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఆమె చేసిన ప్రయత్నాలు ఫలించాయని చెబు తున్నారు. అలాగే మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని విప్పలగుంపు ప్రాంత గిరిజనుల పోడు భూముల పట్టాల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన పేద గిరిజను లకు పట్టాలు అందేలా కృషి చేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చూపుతున్న చొరవ తో పినపాక రాజకీయాల్లో పాల్వంచ దుర్గ పేరు మరింత ప్రాధాన్యత సంతరించు కుంటోందని రాజకీయ వర్గాలు చర్చించు కుంటున్నాయి. రానున్న రాజకీయ పరి ణామాల్లో ఆమె పాత్ర ఎలా ఉండబోతుం దన్నది ఆసక్తికరంగా మారింది. అలాగే ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానం టూ ముందుకు సాగుతూ, వారికి అండగా నిలుస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం, నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించడం ద్వారా ప్రజల్లో ఆమెకంటూ ఒక ప్రత్యేక మైన ఇమేజ్ ఏర్పడుతుంది. అధికారంలో ఉన్నా, లేకపోయినా సమస్యల పరిష్కా రంలో ఆమె ముందుండే ఆమెనే ప్రత్యా మ్నాయ నాయకురాలిగా నియోజకవర్గ ప్రజలు గుర్తిస్తున్నారు. అధికారం అనుభ వించి ఐదు సంవత్సరాలు గడిచి కనుమరుగైన ఎందరో నాయకులు ఉన్న పాల్వంచ దుర్గ మాత్రం, వారందరికీ ధీటుగా నిత్యం ప్రజాక్షేత్రంలో పనిచే యటం ప్రజల కష్ట సుఖాలలో భాగ స్వామ్యం కావడం ఆమె ను నియోజకవ ర్గ ప్రజలు అడుగడుగున ఆదరిస్తున్నారు. దీంతో నియోజక వర్గంలో తిరుగులేని మహిళా నాయకురాలిగా ఎదుగుతున్న పాల్వంచ దుర్గ తనదైన ముద్ర వేస్తూ తిరుగులేని మహిళా ంయకురాలిగా ఎదుగుతున్నారనే అభిప్రాయం వ్యక్తమ వుతోంది. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం ద్వారా ఆమె ప్రజలకు మరింత చేరువ వుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం వల్ల ఆమెకు ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తోంది. గిరిజనులు, మహిళ లు, యువత సమస్యలపై చొరవ చూపు తూ ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని స్థాని కులు పేర్కొంటున్నారు. కరకగూడెం, మణుగూరు మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆమె చేసిన కృషి రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాం శంగా మారింది. ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తుండటంతో పినపాక నియోజకవర్గంలో ఆమె రాజకీ య ప్రాధాన్యం క్రమంగా పెరుగుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజుల్లో పినపాక రాజకీయాల్లో పాల్వంచ దుర్గ కీలక పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయని, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మహిళా నాయకురాలిగా ఆమె గుర్తింపు మరింత బలపడుతోందని స్థానిక రాజకీయ వర్గా లు భావిస్తున్నాయి. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి స్పందించే నాయకురాలిగా పాల్వంచ దుర్గ గుర్తింపు పొందుతున్నారు. రాజకీయాలకు అతీ తంగా ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్న ఆమెకు మహిళలు, యువత, గిరిజన వర్గాల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రజల విశ్వాసాన్ని సొంతం చేసుకుంటూ, సేవా కార్యక్రమాలతో ముందుకు సాగు తున్న పాల్వంచ దుర్గ భవిష్యత్తులో పినపాక నియోజకవర్గ రాజకీయాల్లో మరింత కీలక శక్తిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, అధికారు లను కలుసుకుని సమస్యల పరిష్కారా నికి కృషి చేయడం, నియోజకవర్గమంతా విస్తృతంగా పర్యటించడం ద్వారా పాల్వంచ దుర్గకు మహిళలు, యువత, గిరిజన వర్గాల్లో మంచి ఆదరణ లభిస్తోం ది. ఇటీవల పినపాక రాజకీయాల్లో ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న నాయకత్వాలపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, పాల్వంచ దుర్గ పేరు కూడా బలంగా వినిపిస్తోంది. ప్రజల తో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ, సేవా కార్యక్రమాలను విస్తరిస్తుండటంతో రానున్న జడ్పీటీసీ ఎన్నికల్లో ఆమె కీలక శక్తిగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నా యి. ప్రజా సమస్యలపై నిరంతర పోరా టం, సేవా దృక్పథం, గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజలకు అందు బాటులో ఉండే నాయకత్వం వంటి అంశాలు పాల్వంచ దుర్గను పినపాక నియోజకవర్గంలో ప్రభావవంతమైన మహిళా నాయకురాలిగా నిలబెడుతు న్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# వైఎస్సార్ విగ్రహం సాక్షిగా వైసీపీ వర్గ విభేదాలు బహిర్గతం..!

**కూటమిపై నిరసనలో సొంత నేతలపైనే తిరుగుబాటు..**

**ఉద్రిక్తత తో.. విస్తుపోయిన కార్యకర్తలు.**

పామిడి, జూన్ 5 (యువతరం న్యూస్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా రగులుతున్న వర్గ విభేదాలు మరోసారి రోడ్డుకెక్కాయి. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహం సాక్షిగా.. ఇరు వర్గాల నాయకులు, కార్యకర్తలు బాహాబాహీకి దిగినంత పనిచేయడం శుక్రవారం పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి వచ్చిన వేదిక.. సొంత పార్టీ నేతల తగాదాలకు వేదికగా మారడంతో సాధారణ కార్యకర్తలు విస్తుపోయారు.కూటమిపై నిరసన..

**సొంత నేతలపై ఆగ్రహం!**

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు.. ఎన్డీయే కూటమి రెండేళ్ల పాలనపై నిరసనగా, 'వెన్నుపోటుకు రెండేళ్లు' పేరిట కూటమి మేనిఫెస్టో పత్రాల దహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి వర్గీయులతో పాటు, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ వీరాంజనేయులు తన అనుచరులతో కలిసి తరలివచ్చారు.అయితే, వీరాంజనేయులు రాకను వెంకట్రామిరెడ్డి వర్గంలోని కొందరు కార్యకర్తలు తీవ్రంగా ఆక్షేపించారు. ఒక్కసారిగా "వీరా గో బ్యాక్" అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. గత ఎన్నికల్లో పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తులను వెంటనే సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు. ఊహించని ఈ పరిణామంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ వీరాంజనేయులు మరియు ఆయన అనుచరవర్గం ఎంతో సంయమనంతో, ఓర్పుగా ఉంటూ మిన్నకుండిపోయారు. ఈ ఘర్షణ వాతావరణం నడుమ.. మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి కుమార్తె, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఇరువర్గాలు కలిసి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కూటమి ఎన్నికల మేనిఫెస్టోను తగలబెట్టే తరుణంలో ఇరు వర్గాల మధ్య మరోసారి తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ఇదే సమయంలో వార్తను కవర్ చేస్తున్న సాక్షి





విలేకరిని.. వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధి రియాజ్ అడ్డుకోవడం వివాదానికి దారితీసింది. కెమెరాకు అడ్డంగా ఉండటంతో పక్కకు తప్పుకోవాలని కోరిన విలేకరిపై రియాజ్ దురుసుగా ప్రవర్తించి, తిరగబడ్డాడు. దీంతో అక్కడున్న పాత్రికేయులంతా సదరు యువకుడి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి మారుతుండటాన్ని గమనించిన వైసీపీ నాయకులు నైరుతి రెడ్డి, పెమ్మక చెన్నకేశవరెడ్డి వెంటనే జోక్యం చేసుకుని పాత్రికేయులకు సర్దిచెప్పడంతో వివాదం సర్దుమణిగింది.

**సందిగ్ధంలో కార్యకర్తలు..**

కూటమి ప్రభుత్వంపై నిరసన గళం విప్పడానికి వచ్చి.. ఇలా వైఎస్సార్ విగ్రహం సాక్షిగా సొంత పార్టీ వర్గ విభేదాలను బహిర్గతం చేసుకోవడంపై రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అటు కూటమి ప్రభుత్వంపై పోరాడలేక, ఇటు సొంత పార్టీ నేతల అంతర్గత గొడవలు భరించలేక ఏం జరుగుతుందో తెలియని సందిగ్ధంలోనే వైసీపీ కార్యకర్తలు అక్కడి నుంచి నిరాశతో వెనుదిరిగారు.

ళి7:59 ౖావీ, 6/5/2026ఠి జనూచీణఖ ¯బజ్ఖ్ఘ్రుతీఖఎ జునత్శీతీ: జుఅఒ.......

ళి7:59 ౖావీ, 6/5/2026ఠి జనూచీణఖ ¯బజ్ఖ్ఘ్రుతీఖఎ జునత్శీతీ: పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన అనగాని శివప్రసాద్

రేపల్లె, జూన్ 05, యువతరం న్యూస్: ప్రకృతి విధ్వంసం ప్రపంచ మానవాళికి పెను సవాలుగా మారిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టీడీపీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, మండల అధ్యక్షులు, పార్లమెంట్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి కార్యాలయ ఆవరణలో పలు మొక్కలను నాటారు. అనంతరం అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ, పర్యావరణ కాలుష్యం, ప్రకృతి విధ్వంసం మరియు గ్లోబల్ వార్మింగ్ మానవాళికి తీవ్ర సవాళ్లుగా మారాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఇంధన పొదుపు మరియు పర్యావరణ పరిరక్షణకు తన వంతు బాధ్యతగా సైకిల్‌పై ప్రయాణించి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. వాహనాల వినియోగాన్ని తగ్గించి సైకిళ్లు, ప్రజా రవాణా వంటి పర్యావరణ హిత మార్గాలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రకృతిని ప్రేమించండి ! చెట్లను పెంచండి

ప్రకృతిని ప్రేమించండి పర్యావరణాన్ని పరిరక్షించండి అదే మానవుని కర్తవ్యం/ భావితరాలకు ఉపయోగపడే మొక్కలను నాటండి అదే మనందరి బాధ్యత చెట్లను నరుకుతూ చీకట్లోకి గొడ్డలి అడుగులు వేయకండి/ పంచభూతాలను పరిరక్షించుకోవాలి/ పర్యావరణ పరిరక్షణ లో మనందరం భాగస్వాములు కావాలి/ నీరు నేల గాలి ఇంధనం జీవ వైవిధ్యం ఐదు అంశాల్లో పర్యావరణ మార్పులు మనల్ని తీవ్రంగా బాధిస్తున్నాయి పర్యావరణ నాశనానికి మనమే బాధ్యులం/ చెట్టుంటే ఆరోగ్యానికి నిరంతర భద్రత పర్యావరణ పరిరక్షణ పట్ల మనలో నిబద్ధత పెరగాలి/ మొక్కల్ని పెంచడం ప్లాస్టిక్ సంచి బదులు గుడ్డ సంచి వాడటం మంచినీళ్లు వృధా ఆపడం ఇలాంటి చిన్న చిన్న పనులతో మొదలుపెట్టి కాలుష్య నివారణకు అంకితం అవుతూఎందరికో స్ఫూర్తిదాయకం గా మనం నిలవాలి/ రోజు రోజుకు పెరిగిపోతున్న మన జనాభా పేదరికం కాలుష్యం ఇవి మూడు కలిపి మన పర్యావరణాన్ని ఎంతగానో నాశనం చేస్తున్నాయి/ మట్టిని కుండ చేయడం ఎంత కష్టమో చెట్టును బతికించడం కూడా అంతే కష్టం కష్టాన్ని ఇష్టంగా మార్చుకున్నప్పుడే భావితరాలకు మనం గుర్తుంటాం/ మనం నాటిన మొక్క కాలం గుండెలో ఎన్నో గాయాలు తగిలి తగిలి పెద్దదవుతుంది చిన్ననాటి జ్ఞాపకానికి గుర్తుగా మనకు స్వచ్ఛమైన గాలిని తీయని పండ్లను ఇస్తుంది/ మన మనసు నిండా చల్లటి పరిమళం గుబాళింపు/ చెట్టు ఆశయం గొప్పది అందుకే మనిషికి చెట్టు అక్షయపాత్ర/ చెట్టుని ఎక్సరే తీస్తే మనిషి ఆకారం కనిపిస్తుంది మనిషి కోసమే చెట్టు బతికేది మట్టిలో వేళ్ళు పరుగులు తీసేది/ పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలు ముందు జాగ్రత్తగా చర్యలుగా జరగాలి కానీ పర్యావరణం నాశనం అయిన తర్వాత మొదలు పెడితే అది విజయవంతం కాదు అందుకే పర్యావరణం పై అవగాహన కల్పించాలి స్కూల్ కళాశాల విద్యార్థులకు పర్యావరణ విద్యపై పూర్తి అవగాహన కల్పించారు/ నీటి కాలుష్యం పట్ల కూడా జాగ్రత్తలు



వహించాలి/ మన స్వార్థం కోసం చెట్లను ఇష్టం వచ్చినట్లు నరికేస్తున్నాం నరికిన చోట మళ్లీ చెట్టును నాటండి ఆరోగ్యానికి చెట్టు దీపం అది మన రూపాన్ని హృదయంలో పదిల పరుచుకుంటుంది/ మనకు అన్నీ ప్రకృతి అందిస్తుంది మనం ప్రకృతికి ఏం చేస్తున్నావ్ మన హృదయంలో ప్రశ్న వేసుకోవాలి సమస్యను అర్థం చేసుకుని కార్యాచరణకు ఉద్యమించాలి/ పర్యావరణ కాలుష్యం యమపాశం లాంటిది మన ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది కాలుష్య నివారణకు మనమంతా ఉద్యమించాలి/ మనిషి ప్రకృతితో నిరంతరం స్నేహం చేయాలి ప్రతీ ఒక్కరూ ప్రకృతిని ప్రేమించాలి కాలుష్యం నుండి మనలను కాపాడేది పచ్చని చెట్లే/ అందుకే మహాత్మా గాంధీ ఎలా అన్నారు "సహజ వనరులు మన అవసరాలను తీర్చడానికెగాని మన అత్యాశల్ని తీర్చడానికి కాదు" పర్యావరణ పరిరక్షణలో ముఖ్యంగా విద్యార్థులను భాగస్వాములు చేయాలి/ చెట్లను పెంచడం వల్ల మొక్కలు కార్బన్డయాక్సైడ్ ను పీల్చుకుని ప్రాణవాయువును మనకు ఇస్తాయి దీనితో వాతావరణ కాలుష్యం కొంతవరకు తగ్గుతుంది/ కొమ్మ నుండి పువ్వులు కోసినట్లు అమ్మలాంటి చెట్టును పెంచడం నేర్చుకోవాలి/ ఇంటి ముందు ఒక పెద్ద చెట్టు వెలుగుల వెన్నెల



జలపాతం ఆరోగ్యానికి అద్భుత టానిక్/ మట్టి హృదయంలో చెట్టు వేళ్ళు కొత్త సంగీతాన్ని అందిస్తోంది రేపటి తరానికి పండ్లను అందివ్వాలి నిస్వార్థతత్వం చెట్టుకుంది/ చిగురుతో స్నేహం చేయాలి చెట్టు మనస్సు లోతుల్లోకి వెళ్లి నీళ్లతో సంతకం చేయాలి నీళ్లే కదా చిగురుకు వెలుగు/ ప్రకృతి మనకు ఎన్నో నేర్పుతుంది ప్రకృతి మనకు గురువు/ మనిషి మరణించిన తర్వాత స్మశానానికి అతని కూడా వచ్చేది చెట్టే/ నడక కవి, అక్షర ప్రవీణ నల్లానరసింహమూర్తి సీనియర్ తెలుగు లెక్చరర్ శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు

# వైకాపా పాలన అంతమైన రోజు

**వైసీపీ నాయకుల వెన్నుపోటుకు రెండేళ్ళు పై స్పందించిన...**

**జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ....**

బుక్కరాయసముద్రం జూన్ 05 యువతరం న్యూస్ :- ఇటీవల సింగనమల నియోజకవర్గం లో వైసీపీ నాయకులు చేపట్టిన వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమంపై అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ లోని తెలుగు రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలనలో ఎంతో సుభిక్షంగా ఉన్నారని,వెన్నుపోటుకి అసలైన నిర్వచనం జగన్మోహన్ రెడ్డి అని ఎందుకంటే ఆయన సొంత చెల్లిని,సొంత తల్లిని,సొంత బాబాయిని,ఎలా వెన్నుపోటు పొడిచాడు అనేది అందరికీ తెలిసిన విషయమే అని, తెలుగు రాష్ట్ర ప్రజలకు మరియు తన సొంత ఇంటి మనుషులకు అసలైన వెన్నుపోటు దారుడు అంటే జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అసలైన వెన్నుపోటు పార్టీ మరియు గొడ్డలిపోటు పార్టీ వైసీపీ పార్టీ అని, అలాంటి వైసిపి పార్టీ శ్రేణులంతా ఈరోజు కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలన పై బురద జల్లడం సమంజసం కాదన్నారు.కూటమి ప్రభుత్వం యొక్క పరిపాలనలో తెలుగు రాష్ట్ర



ప్రజలంతా ఎంతో సుభిక్షంగా ఉన్నారని, అభివృద్ధి అంటే ఏమిటో పరిపాలన అంటే ఏమిటో ఇప్పుడిప్పుడే చూస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇటీవల మహానాడు కార్యక్రమంలో నారా లోకేష్ మహిళలకు తెలుగుదేశం పార్టీ తరపున 33% రిజర్వేషన్ ఉండి చట్టసభల్లో వారికి అవకాశం కల్పించాలని ప్రతిపాదన తీసుకురావడం పట్ల తెలుగు రాష్ట్ర మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని, తన ఇంటి నుండి పార్టీ నుండి సొంత తల్లిని సొంత చెల్లిని గెంటేయడం పట్ల జగన్మోహన్ రెడ్డికి మహిళల పైన ఎంత చిత్తశుద్ధి ఉందో రాష్ట్ర ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ఇకపోతే సింగనమల నియోజకవర్గంలోని వైసీపీ శ్రేణులు తమ నాయకుడు యొక్క వెన్నుపోటు గొడ్డలిపోటు విషయాలన్నీ పక్కనపెట్టి, తెలుగు రాష్ట్ర ప్రజలలో తమ ఉనికిని కాపాడుకునేందుకు కూటమి ప్రభుత్వంపై వెన్నుపోటు కు రెండేళ్లు అంటూ చెప్పుకుంటూ తిరగడం నిజంగా హాస్యాస్పదమని అన్నారు. సింగనమల నియోజకవర్గం లో ఎమ్మెల్యే బండారు శ్రావణి నాయకత్వంలో మరియు పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సారథ్యంలో నియోజకవర్గ ప్రజలు సంతోషంగానే ఉన్నారని, వారిలో ఒక అభద్రతా భావాన్ని సృష్టించే ప్రయత్నం వైసీపీ చేస్తుందని, సింగనమల నియోజకవర్గం లో మీ వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపైనా మరియు మా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సారథ్యంలో ఈ రెండు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధికి వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు ఎక్కడైనా సిద్ధమా అని సవాలు విసిరారు.కాకపోతే వైసీపీ శ్రేణుల యొక్క కుట్రను నమ్మే స్థితిలో ప్రజలు లేరని, ఇది వైసిపి వారు గమనించాలని వైసీపీ శ్రేణులకు హితవు పలికారు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ తెలిపారు.

# చేనేత రంగంలో ముద్ర రుణాలకు బ్యాంకుల సహకారం అందించాలి

**పాడి పరిశ్రమ రైతులకు, యం ఎస్ యం ఈ ఔత్సాహికులకు విరివిగా రుణాలు అందించాలి**

**పి. మోహన్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్**

కోడుమూరు జూన్ 5 యువతరం న్యూస్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోడుమూరు శాఖ మేనేజర్ సుధాకర్ గారి ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం నాడు జేఎంఎల్బీసీ (జీమీదీజ) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి. మోహన్ మాట్లాడుతూ, బ్యాంకులు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలును వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో పాడి పరిశ్రమ, పశుసంవర్ధక రంగం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ రంగాలకు విస్తృతంగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు.గత ఆర్థిక సంవత్సరంలో ముద్ర రుణాల పురోగతి సంతృప్తికరంగా ఉందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని బ్యాంకర్లను కోరారు. కోడుమూరు నియోజకవర్గం లో చేనేత కార్మికులకు విరివిగా ముద్ర రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ముద్ర రుణాల పంపిణీలో బ్యాంకుల ప్రగతి గణనీయంగా పెరగాలని ఆకాంక్షించారు.అదేవిధంగా సీసీఆర్సీ (జజ=జ) కార్డులు కలిగిన కౌలు రైతులకు వ్యవసాయ రుణాలు




సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ౖావీజు+ౖా,ౖావీఖీవీజు,ౖావీ ౌబతీఝ +ఫ్ఘ్రుతీ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించాలని తెలిపారు. ఈ సందర్భంగా సీబీఆర్‌సెటి (జదీ =ాజు×) డైరెక్టర్ పుష్ప కుమార్ మాట్లాడుతూ, కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (=ాజు×) ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా బి. తాండ్రపాడులోని శిక్షణ కేంద్రంలో గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ స్వయం ఉపాధి రంగాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు వ్యవసాయ అధికారులు వెలుగు ఏ పి యం సుబ్బయ్య, మెప్మ అధికారులు , మండల డీఆర్డీఏ ఏపీఎంలు మరియు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని బ్యాంకు శాఖల మేనేజర్లు, కోడుమూరు జఖీూ కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం గొప్ప సేవ

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమృతధార ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.**





రేపల్లె, జూన్, 05, యువతరం న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు అధిక మాస శ్రవణా నక్షత్రం అనే విశిష్టమైన సందర్భంగా అమృతధార సేవా కార్యక్రమం ఆధ్వర్యంలో 50 మంది నిరుపేదలకు భోజనాన్ని అందించి వారి ఆకలి తీర్చారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు గౌరీ రామకుమారి, చందూరు ఇందుమతి, ఊటుకూరు అనంతలక్ష్మి, తడవర్తి వల్లి, మెడతాటి రాజేశ్వరి, మెడతాటి విజయ, కాలేపల్లి కృష్ణకుమారి, అన్నం సుభాషిని, కొమ్మూరు నాగ సోమేశ్వరి తదితరులు అన్నదాతలుగా ముందుకు వచ్చి సంయుక్తంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలో ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకరించిన అన్నదాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా పూర్ణ చంద్రరావు ప్రారంభించడం ప్రత్యేక ఆకర్షణ. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు, దాతలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇంద్రమ్మ ఇళ్ల పథకం





అప్పాయపల్లి మాజీ సర్పంచ్ రవీందర్నాగర్ కర్నూల్ ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్ : నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం అప్పాయిపల్లి గ్రామంలో ఇంద్రమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహాల గృహప్రవేశ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులతో కలిసి ఆనందోత్సాహాలను పంచుకున్నారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించిన నూతన గృహాల్లోకి లబ్ధిదారులు అడుగుపెట్టడం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గృహప్రవేశ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు నూతన గృహాలను సందర్శించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అప్పాయపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు సురక్షితమైన, శాశ్వత నివాసాన్ని కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాల జీవితాల్లో వెలుగులు నిండాయని, సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని అన్నారు. నూతన గృహాల్లోకి ప్రవేశిస్తున్న ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల రాంచేందర్, 3వ వార్డు సభ్యులు లక్ష్మీపార్వతి--సురేష్, 8వ వార్డు సభ్యులు పద్మ--నరేష్, 9వ వార్డు సభ్యుడు నరేష్, 10వ వార్డు సభ్యుడు రాజు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు రమేష్, సురేందర్ రావు, శశిధర్, అవుల మల్లయ్య, గోవర్ధన్, శ్రీనివాస్ రావు, శేఖర్, నాగేశ్వరరావు, తిరుపతి, మల్లేష్, నిరంజన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన పొదుపుపై అవగాహనకు సైకిల్ యాత్ర...

**సైకిల్ తొక్కి ప్రయాణించిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు....**



బుక్కరాయసముద్రం జూన్ 05 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రంలోని దేవరకొండ నుంచి అనంతపురంలోని గుత్తి రోడ్డు వరకు సైకిల్ తొక్కి ప్రయాణించిన జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా, పర్యావరణ కాలుష్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు,ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు , ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు , జిల్లా ఏడీసీసీ బ్యాంకు చెర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి,మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి , మాజీ గ్రంధాలయ చెర్మన్ గౌస్ మోదీన్ , టీడీపీ నాయకులు రాయల్ మురళి శింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని దేవరకొండ నుండి అనంతపురం గుత్తి రోడ్డులోని వాజ్ పేయ్ సర్కిల్ వరకు సైకిల్ యాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు , మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే చెట్ల పెంపకం, ఇంధన పొదుపు, కాలుష్య నియ ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సైకిల్ వినియోగం ద్వారా ఇంధన వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు లక్ష్మి నారాయణ, మాజీ మండల అధ్యక్షులు అశోక్, సొసైటీ అధ్యక్షులు కేశన్న పాల్గొన్నారు.

# అమ్మ కోసం ఒక చెట్టు

**ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా విద్యార్థులచే మొక్కలు నాటించిన అటవీ శాఖ సిబ్బంది**



బండి ఆత్మకూరు జూన్ 5 యువతరం న్యూస్:- మండలంలోని పార్నపల్లి ప్రభాస్ కాలేజ్ లో అటవీ క్షేత్రాధికారి నాసిర్ ఝూ నేతృత్వం లో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట టైగర్ చైతన్య కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మ కోసం – ఒక చెట్టు" అనే నినాదంతో "ప్రకృతి స్ఫూర్తితో వాతావరణం కోసం మన భవిష్యత్తు కోసం" అనే నేపథ్యంలో విద్యార్థుల చేత మొక్కలు నాటించి అనంతరం వారికి విత్తన బంతుల యొక్క తయారీ విధానాన్ని మరియు వాటి ప్రాముఖ్యతను తెలియచేయడమైనది.తదనంతరం విద్యార్థులకు అడవుల యొక్క ప్రాముఖ్యత , ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలు , పర్యావరణ ప్రాముఖ్యత మొదలైన విషయాలు అవగాహన కల్పించి పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా డా.సత్యనారాయణ,చైర్మన్ ఆఫ్ ప్రభాత్ ఎడ్యుకేషనల్ సొసైటీ,ప్రిన్సిపల్ ఓంకారం దేవస్థానం చైర్మన్ అల్లె చెన్నారెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా ఖాసిం నాయక్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఫకృద్దీన్ ,రాజేశ్, ప్రసన్న మరియు ప్రొటెక్షన్ వాచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే నేటి తరానికి భవిష్యత్తు

చెంచుల సమస్యలను ఆరా తీశారు

డిప్యూటీ తాసిల్దార్ అరుణ





కొత్తపల్లి జూన్ 5 యువతరం న్యూస్ : విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇందులో ప్రతి ఒక్క పిల్లవాడిని చదివించాలని కొత్తపల్లి డిప్యూటీ తాసిల్దార్ అరుణ పిలుపునిచ్చారు.ఆమె శుక్రవారం మండల పరిధిలోని బట్టువారిపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు . ఇంటిలో ప్రతి పిల్లవాడిని చదివించాలని ఆస్తుల కన్నా చదువు విలువైనదన్నారు. చదువుకున్న ప్రతి వ్యక్తి మంచి ధ్యానంతో మంచి ఉద్యోగాలతో మంచి ప్రవర్తనతో మంచి కుటుంబముగా తీర్చిదిద్దుకుంటారన్నారు. అనంతరం గ్రామ ప్రజలు నీటి సమస్య కరెంటు సమస్య విధిలైట్ల సమస్యలు ఉన్నాయని ఆమె దృష్టికి తీసుకొచ్చారు.అనంతరం ముసలమడుగు చెంచుగూడాన్ని సందర్శించి చెంచుల సమస్యల పై ఆమె ఆరా తీశారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ శ్రీనివాసులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# ఆర్థిక లావాదేవీలపై పొదుపు మహిళలకు అవగాహన కలిగి ఉండాలి

మండల కోఆర్డినేటర్ పుల్లయ్య



కొత్తపల్లి జూన్ 5 యువతరం న్యూస్ : ఆర్థిక లావాదేవీలపై పొదుపు మహిళలు అవగాహన కలిగి ఉండాలని కొత్తపల్లి ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల పొదుపు మహిళల ఆధ్వర్యంలో మన డబ్బు మన లెక్కలు గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థికంగా లావాదేవీల్లో పారదర్శకంగా పెంచేందుకు మా డబ్బు లెక్కల యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నారు. ఈ ద్వారా సభ్యులు ఎవరి చేతిలో మోసపోకుండా వారి ఆర్థిక వివరాలు వారే చూసుకునేలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో వెలుగు సీసీలు వెంకటరమణ శివుడు రామకృష్ణ రత్నం యూసుఫ్ అకౌంటెంట్ బాలరాజు పొదుపు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# భూమి సారవంతం కోసం నవధాన్యాల సాగు విధానం



బుక్కరాయసముద్రం జూన్ 05 యువతరం న్యూస్ :- బుక్కరాయసముద్రం మండలం నీలంపల్లి గ్రామం లో సీటీ డబిఓ డీపీఎం ఆదేశాల మేరకు, మరియు ఎస్ పి ఎం డాక్టర్ నవీన్ సలహాలతో పూజారి లోకేష్ రైతుకు 1ఎకరా ఐదు ప్రధాన పంటలు 20 జీవవైవిద్యాల పంటలు విత్తనాలతో బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ఘనజీవామృతం వేసి పీఎండ్స్ చేయడం. రైతుకు అధిక దిగుబడి భూమిలో సూక్ష్మజీవులు పెంపు కోసం మేలు జరుగును.. ఈ కార్యక్రమంలో ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది. ఎఫ్ఎంటీస్ చిరంజీవి,చంద్రశేఖర్,పెద్దన్న, ప్రదీప్, నాగార్జున,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణమును ప్రతి ఒక్కరు కాపాడుకోవాలి





పాములపాడు జూన్ 5 యువతరం న్యూస్ :- పాములపాడు మండల కేంద్రమైన పాములపాడు లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని కస్తూరిబా స్కూలు మరియు మోడల్ స్కూల్ నందు అనంత అరణ్య కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గుంతలు తీయించి మరియు మొక్కలు నాటే కార్యక్రమం" మా నామ్ క ఏక్ పెడ్ హై ( అమ్మ పేరు పైన ఒక మొక్క నాటే కార్యక్రమం) నిర్వహించడమైనది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 5 తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నందున భూమిపై ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు జీవకోటి మనుగడకు ఉనికికి పర్యావరణం పచ్చదనం కీలకమైన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మద్దూరుతిమ్మా రెడ్డి హరినాథ్ రెడ్డి , రాయపాటి గోవింద్ , ,తాసిల్దారు సుభద్రమ్మ ఈఓ ఆర్ డి , హార్ట్ ఫుల్ ఫౌండేషన్ ఎన్జీవో సభ్యులు కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ జయంతి ఫీల్డ్ అసిస్టెంట్ లింగస్వామి టి ఏ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రత్యేక గ్రామసభ నిర్వహించిన

పంచాయతీ అభివృద్ధి అధికారి టీ పెద్ద శ్రీనివాసులు...



బుక్కరాయసముద్రం జూన్ 05 యువతరం న్యూస్ :- బుక్కరాయ సముద్రం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ పి .సదా శివ హాజరు అయ్యారు మరియు పంచాయతీ అభివృద్ధి అధికారి టి . పెద్ద శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది, అధికారులు మాట్లాడుతూ భూమి మీద మానవ మనుగడకు పర్యావరణం సమతుల్యత ఎంత ప్రాముఖ్యతో వివరించారు, అలాగే గ్రామస్తులను పర్యావరణహిత అలవాట్లు పెంపొందించుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మొక్కలు పెంచాలని మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తడి పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని కోరారు.. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సిబ్బంది, స్వర్ణ గ్రామాల సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యలో కృత్రిమ మేధస్సు వినియోగానికి ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం కట్టుబడి ఉంది. వైస్ ఛాన్సలర్ డా. పి. చంద్రశేఖర్



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలేజీలో మొక్కలు నాటిన వైస్ చాన్సలర్.





వైద్య విద్యలో నాణ్యతా ప్రమాణాల పెంపు, విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశోధనా దృక్పథం అభివృద్ధి మరియు ఆధునిక సాంకేతికతల వినియోగానికి ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డా. ఎన్టీఆర్ హెల్త్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. పి. చంద్రశేఖర్ తెలిపారు. కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో అమలవుతున్న ఎడ్-మెడ్ ఏఐ పైలట్ ప్రాజెక్ట్ పురోగతిని సమీక్షించేందుకు గురువారం కళాశాలను సందర్శించిన ఆయన వివిధ విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మొదట ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా కళాశాలలో మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని అనుబంధ వైద్య కళాశాలల్లో త్వరలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ - ఏఐ ) ఆధారిత విద్యా విధానాలను ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో వైద్యరంగంలో ఏఐ కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని సూచించారు. వైద్య విద్యలో ఉన్నత ప్రమాణాలు సాధించేందుకు విశ్వవిద్యాలయం పరీక్షా విధానాన్ని మరింత పారదర్శకంగా, కఠినతరంగా రూపొందించిందని, తద్వారా సమాజానికి ప్రతిభావంతులు, నైపుణ్యాలు కలిగిన వైద్యులను అందించగలమని పేర్కొన్నారు. పరిశోధనకు ఎంపికైన యూజీ విద్యార్థులకు 6 నెలలుకకు30 వేలు అందిస్తామన్నారు. పీజీ, ఫాకల్టీ రీసెర్చ్ లో పాల్గొంటే ఒక ప్రాజెక్ట్ కు రూ. 5 లక్షలు స్కాలర్ షిప్ అందిస్తామన్నారు. కెఎంసీ నుండి యూజీ నుండి 40 మంది ఫ్యాకల్టీ నుండు 20 మంది తగ్గకుండా రీసెర్చ్ కు ఎంపిక అయ్యేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక స్కాలర్షిప్‌లు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కృత్రిమ మేధస్సు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించగల వైద్యులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు శారీరక దృఢత్వం కొరకు ఆటలను కూడా ముఖ్యంగా ప్రోత్సహిస్తున్నామని సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులను ఎంకరేజ్ చేసేందుకు ప్రతి కాలేజీ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలని కోరారు. కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఈ కళాశాల తనకు సొంత ఇంటి వంటిదని పేర్కొన్న డా. చంద్రశేఖర్, కళాశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని తెలిపారు. విద్యార్థులు తమకు విద్యను అందించిన సంస్థ పట్ల కృతజ్ఞతాభావంతో ఉండి, అల్యూమ్నీ కార్యక్రమాల్లో భాగస్వాములై కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఎడ్-మెడ్ ఏఐ ప్రాజెక్ట్ రూపకర్త, ఈ కళాశాల పూర్వ విద్యార్థి డా. బొందు గుల చంద్రశేఖర్ అమెరికాలో నివసిస్తూ తన సొంత కళాశాల అభివృద్ధి కోసం ఈ ప్రాజెక్ట్ కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాజెక్ట్ విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు వైద్య నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. డాక్టర్ బంధువుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ కళాశాలలో విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు ఇచ్చిన ఫీడ్బ్యాక్ తో ఈ ఎడ్- మెడ్ ఏఐ మరింతగా ఆధునికరించేందుకు కృషి చేశామని తెలిపారు. అయితే కళాశాల నుంచి కొత్త కోర్సులకు అప్లై చేసుకోవాలని వారికి తప్పకుండా పర్మిషన్ ఇస్తామని తెలిపారు. అనంతరం కళాశాలలోని స్కిల్ ల్యాబ్‌ను సందర్శించి బేసిక్ లైఫ్ సపోర్ట్ (బిఎల్ఎస్) శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే ఆడిటోరియంలో వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రత్యేక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలోని రహదారుల అభివృద్ధి, ఆసుపత్రిలో మౌలిక వసతుల మెరుగుదల, వివిధ విభాగాల బలోపేతం వంటి అంశాలపై కళాశాల యాజమాన్యం వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకువచ్చింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈ మరియు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ, అడిషనల్ డీఎంఈ మరియు హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ లు డా. శ్రీరాములు, డా. రేణుకాదేవి, డా. విజయానంద్ బాబు, వివిధ విభాగాల అధిపతులు, అసోసియేట్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి ఏఐఎస్ఎఫ్

AISF రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల కరపత్రాలు ఆవిష్కరణ




కోడుమూరు జూన్ 5 యువతరం న్యూస్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో జూలై 1 నుండి 4 వరకు కర్నూలు నగరంలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని స్థానిక కోడుమూరు పట్టణంలో ఏఐటీయూసీ ఆఫీస్ నందు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను చంపివేయడానికి నిదర్శనంగా త్రిబుల్ పి విధానాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు స్వచ్ఛందంగా అమ్మి వేస్తున్నదని అన్నారు, అదేవిధంగా కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు మరియు విజినరీ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ అమలు కాక విద్యార్థులు యువజనలను మోసం చేసి అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాల అవుతున్న ఇప్పటికింకా అధికారంలోకి వంద రోజుల్లో 77 జీవోను రద్దు చేస్తానని ఇప్పటికీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు అందించకుండా పత్రికా ప్రకటనలతో మభ్యపెడుతూ 1200 కోట్లు విడుదల చేశామని చెబుతూ ఇప్పటికింకా పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా మోసం చేస్తున్న నయవంచన ప్రభుత్వం ఉందని అన్నారు. పేద విద్యార్థులు డిగ్రీలు ఇంజనీర్లు డాక్టర్లు కావడం, ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదని అందుకోసమే ప్రభుత్వ మెడికల్ కళాశాలను రక్షించాల్సిన కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ సర్కార్ శాతం పూర్తయిన కళాశాలను కూడా కార్పొరేట్లకు అమ్మేయడానికి సిద్ధంగా ఉన్నదని విద్యాశాఖ మంత్రి వైద్యశాఖ మంత్రి, దోబూచులాటాడుతూ పేద విద్యార్థుల మెడికల్ విద్యను అమ్మి వేస్తూ మరో పక్కన ప్రభుత్వ విద్యను పరిరక్షించే బాధ్యత చంద్రబాబు నాయుడు గారు తీసుకుంటున్నామంటూ పత్రికా ప్రకటనలకు పరిమితమైతున్న కూటమి ప్రభుత్వంపై జూన్ 1 తారీకు నుండి అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆంటం పోరాటం సాగిస్తుందని అన్నారు, చీూ సంస్థ వారు పేపర్ లీకులకు పాల్పడితే ఒక్క మాట మాట్లాడని విద్యాశాఖ మంత్రి రాష్ట్రంలో పరిపాలన సాగిస్తూ యూనివర్సిటీల హక్కులను కాలరాసే జఏఖి వికసితా భారత్ విజ్ఞాన్ పరిషత్ అంటూ 90 శాతం ఆయ రాష్ట్రాల విద్యార్థుల హక్కులను కాలరాస్తూ ఖ+జ లాంటి సంస్థలను కేంద్రీకరణ పేరుతో విజ్ఞానం పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారు కాబట్టి కేంద్రీకరణను వ్యతిరేకిస్తున్నామన్నారు, మరోపక్క రాష్ట్రంలో ఇప్పటి ముప్పడిగా ఉన్నత విద్యారంగంలో సవరణలు చేస్తూ ప్రభుత్వ అనుయాయుల కళాశాలలకు లైసెన్సులు మంజూరు చేస్తూ తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ కోట్ల వ్యాపారం గడిస్తున్న ఖూ, ాా=వీ విజ్ఞాన్, గీతం ఇలాంటి యూనివర్సిటీలపై చర్యలు తీసుకోకుండా, కార్పొరేట్ల యాజమాన్యపు మంత్రిగా విద్యాశాఖ మంత్రి చలామనవుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయకుండా హై స్కూల్ టీచర్లను ఇంటర్మీడియట్ విద్య బోధించమని చెప్పడం ద్వారానే ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలు పూర్తిస్థాయిలో విఫలం అయ్యాయని అన్నారు. స్కూల్ విద్యను బోధించే ఉపాధ్యాయుల చేత ఇంటర్మీడియట్ విద్యను బోధించమంటే ఆ ఉపాధ్యాయులు ఎలా బోధించగలరు ప్రభుత్వ వైఫల్యం వలనే ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు, అందువల్ల ప్రభుత్వ విద్యను పరిరక్షించే దిశగా జులై 1 నుండి 4 వరకు జరగనున్న విద్యా వైజ్ఞానిక రాజకీయ సైతాంతిక శిక్షణా తరగతుల్లో రాష్ట్ర నలుమూలల నుండి హాజరవుతున్న విద్యార్థులను చైతన్యపరచి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆంధ్ర రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాన్ని రూపొందించాల్సిన అవసరం ఉన్నదని ఈ శిక్షణా తరగతులకు యూనివర్సిటీల నుండి మేధావులు హాజరు కానున్నారని విద్యార్థులు అందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శి డి. వీరేంద్ర, ఎస్. అల్తాఫ్ బాషా నాయకులు మనోహర్, సంజయ్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు

# 'వాతావరణ చర్య' థీమ్‌తో కర్నూలులో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం







3 వేల విత్తన గుళికల తయారీ.. హరిత ర్యాలీ.. మొక్కల నాటకం..

పర్యావరణ పరిరక్షణకు సామూహిక ప్రతిజ్ఞ.

కర్నూలు ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్: వాతావరణ చర్య (క్లైమేట్ యాక్షన్) అనే అంశం, నౌ ఫర్ క్లైమేట్' నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026 వేడుకలను కర్నూలులో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో అటవీ శాఖ, జిల్లా యంత్రాంగం, విద్యాసంస్థలు, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల సమన్వయంతో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి దృశ్య మాధ్యమ సమావేశం ద్వారా ప్రారంభించారు. అనంతరం పర్యావరణ పునరుద్ధరణ, అటవీకరణ లక్ష్యాలతో అటవీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా విత్తన గుళికల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఆంధ్రప్రదేశ్ హరిత కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 కోట్ల విత్తన గుళికలను సిద్ధం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లాలో 3 వేల విత్తన గుళికలను తయారు చేశారు. చింత, గంగరావి, వేప, సీతాఫలం, కుంకుడు జాతులకు చెందిన విత్తనాలతో విజయవనం కేంద్ర నర్సరీ, నగరవనం (గార్గేయపురం), పందికోన కేంద్ర నర్సరీ, బోడెబండ కేంద్ర నర్సరీ, జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణాల్లో ఈ కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు, వాలంటీర్లు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పాల్గొన్నారు విత్తన గుళికల తయారీ అనంతరం కార్యక్రమ ప్రాంగణంలో మొక్కల నాటకం చేపట్టారు. జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకట నారాయణమ్మ తొలి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వివిధ సంస్థల ప్రతినిధులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారందరూ మానవహారం ఏర్పరచి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. చెట్లను నాటడం, వాటిని సంరక్షించడం, సహజ వనరులను కాపాడడం, కాలుష్యాన్ని తగ్గించడం, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పులు, వ్యర్థాల నిర్వహణ, సుస్థిర జీవన విధానాలపై కళాజాత బృందాల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించగా విశేష ఆదరణ లభించింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకట నారాయణమ్మ హాజరుకాగా, గౌరవ అతిథిగా ప్రధాన అటవీ సంరక్షణాధికారి సి. సెల్వం పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ సి. ఓబులేసు, సీనియర్ పర్యావరణ ఇంజనీర్ ఎం.బి.ఎస్. శంకర్ రావు, పర్యావరణ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజనల్ అటవీ అధికారి స్వామి వివేకానంద, అటవీ క్షేత్రాధికారులు తేజస్వి, ప్రియాంక, జోనల్ కార్యాలయ సహాయ నిర్వాహకుడు పి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. సభలో మాట్లాడిన సి. సెల్వం, వాతావరణ మార్పు ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటని పేర్కొన్నారు. అడవులు కార్బన్ నిల్వ కేంద్రాలుగా పనిచేస్తూ వాతావరణ మార్పులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. భవిష్యత్తులో వాతావరణ మార్పులను తట్టుకునే సమాజ నిర్మాణానికి అటవీకరణ, జీవవైవిధ్య పరిరక్షణ, ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకట నారాయణమ్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. హరితవనం విస్తరణ, జలవనరుల సంరక్షణ, ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ, సుస్థిర జీవన విధానాల అమలు కోసం ప్రజలు చురుకుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సీనియర్ పర్యావరణ ఇంజనీర్ ఎం.బి.ఎస్. శంకర్ రావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026 ప్రాధాన్యాన్ని వివరించారు. "వాతావరణ చర్య" అనే ఈ ఏడాది అంశం ప్రపంచ సమాజానికి అత్యంత అవసరమైందని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణ, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణహిత విధానాల అమలు, ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన, పచ్చని, సుస్థిర భవిష్యత్తును నిర్మించగలమని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు హరిత ర్యాలీ నిర్వహించారు. రాజ్‌విహార్ సర్కిల్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఘాట్, కర్నూలు మెడికల్ కళాశాల మీదుగా సాగిన ఈ ర్యాలీలో అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ఆసుపత్రుల ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, పర్యావరణ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిర అభివృద్ధికి సంబంధించిన సందేశాలతో కూడిన ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. చివరగా కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026 వేడుకలను ముగించారు. పచ్చని, ఆరోగ్యకరమైన, సుస్థిర భవిష్యత్తు నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# నెట్ జీరో హెల్దీ క్యాంపస్ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుంది








## మొక్కలు నాటిన ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

వెల్దుర్తి జూన్ 05 యువతరం న్యూస్ : నెట్ జీరో హెల్దీ క్యాంపస్ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో నెట్ జీరో హెల్దీ క్యాంపస్ లో భాగంగా అల్ట్రా హై డెన్సిటీ ప్లాంటింగ్ కార్యక్రమం లో పాల్గొని మామిడి, నేరేడు మొక్కలను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యాంబాబు నాటారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని, ఉపాధి హామీ శ్రామికులతో సంభాషించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా విద్యాసంస్థలను "నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌లు" గా అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలు తమకు కావాల్సిన విద్యుత్తును సోలార్ ద్వారా సొంతంగా తయారు చేసుకోవడంతో పాటు, వ్యర్థాలను రీసైకిల్ చేయడం మరియు పచ్చదనం పెంచడమే నెట్ జీరో హెల్దీ క్యాంపస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "నెట్ జీరో వేస్ట్" కార్యక్రమంలో భాగంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, సేంద్రియ వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చేందుకు కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చేపడుతున్న ఈ కార్యక్రమం భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం అటవీ విస్తీర్ణం 6 శాతం మాత్రమే ఉండగా, దానిని 33 శాతానికి పెంచే లక్ష్యంతో ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 45 లక్షల మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా ఒకే రోజు లక్ష మొక్కలను నాటుతున్నమన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కల నాటకం చేపట్టి, ప్రతి విద్యార్థికి మరియు దుకాణానికి ఒక మొక్క అందజేసి వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. 'అనంత అరణ్య' కార్యక్రమంలో భాగంగా సుమారు 1600 రకాల మొక్కలు, హెర్బ్స్, ష్రబ్స్‌ను శాస్త్రీయ పద్ధతుల్లో నాటి ప్రతి పాఠశాలలో చిన్న అరణ్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం ఏర్పడటంతో పాటు పిల్లల్లో మొక్కల సంరక్షణ, ప్రకృతి పై ప్రేమ మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరుగుతుందన్నారు.భవిష్యత్ తరాలకు ఆస్తులతో పాటు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. హై డెన్సిటీ ప్లాంటేషన్, నెట్ జీరో వేస్ట్, కిచెన్ గార్డెన్లు, సోలార్ విద్యుత్ వినియోగం వంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయన్నారు. కర్నూలు నగరంలో రోజుకు 200 టన్నులకు పైగా ఉత్పత్తి అవుతున్న ఘన వ్యర్థాలను కంపోస్టింగ్, రీసైక్లింగ్ ద్వారా నిర్వహిస్తున్నామని, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, ఎంఆర్ఎఫ్ ద్వారా తడి--పొడి చెత్తను శాస్త్రీయంగా ప్రాసెస్ చేస్తున్నామన్నారు. అలాగే 15 మెగావాట్ల సామర్థ్యంతో "వేస్ట్ టు వెల్త్" ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని, ప్రజల సహకారంతో స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు ఇళ్లలో ఉండే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని కలెక్టర్ సూచించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేసి వ్యవసాయానికి వినియోగించవచ్చని, పొడి చెత్తను రీసైకిల్ చేయవచ్చన్నారు. చెత్తను రోడ్లు, చెరువులు, కాలువల్లో వేయకుండా పర్యావరణాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, నీటి సంరక్షణ, మొక్కలు నాటడం వంటి చర్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, విద్యాసంస్థల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన వంటి అనేక పనులు మన రాష్ట్ర ప్రభుత్వం హయాంలోనే జరిగాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కే.ఈ. ప్రభాకర్ కృషితో స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలకు మంజూరు లభించగా, మాజీ ఉప ముఖ్యమంత్రి కే.ఈ కృష్ణమూర్తి హయాంలో భవన నిర్మాణం పూర్తయ్యిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పాఠశాల ఆవరణలోనే కాకుండా ఇంటి వద్ద కూడా మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చన్నారు. ప్రకృతిని కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, గతంలో రైతులు పెద్ద చెట్లను సంరక్షిస్తూ వ్యవసాయం చేసేవారని, ప్రస్తుతం ఆదాయం పేరుతో చెట్ల తొలగింపు పెరుగుతోందన్నారు. చెట్ల నరికివేత, పర్యావరణ నాశనం కారణంగా వర్షపాతం విధానాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. భవిష్యత్తు తరాల కోసం ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి వద్ద చెట్లు, పూల మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుని ప్రకృతి సంరక్షణలో ముందుండాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో నీడనిచ్చే మరియు పర్యావరణానికి ఉపయోగపడే చెట్లను నాటాలన్నారు. విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, చెట్ల సంరక్షణపై అవగాహన పెంపొందించేలా ప్రోత్సహించాలని కోరారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న వనం భవిష్యత్తులో పచ్చదనంతో కళకళలాడుతూ పక్షులు, వివిధ రకాల చిన్న జంతువులకు ఆశ్రయంగా మారుతుందని తెలిపారు. ఈ వనాన్ని సంరక్షించి, మొక్కలు సజీవంగా పెరిగేలా చూసుకోవడం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానికులందరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమిష్టి కృషితో వనాన్ని అభివృద్ధి చేసి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, డ్వామా ఏపిడి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం

## ఆరోగ్యమే మహాభాగ్యం - ప్రజలందరూ యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలి

## జిల్లా లోని 4 లక్షల 62 వేల మంది ప్రజలు యోగా చేయాలని లక్ష్యం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి




కర్నూలు ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్: యోగాంధ్ర భాగస్వామ్యం తో జిల్లాలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం / యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, యోగా అసోసియేషన్ ల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రజలందరూ ప్రతిరోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరారు. ఆ లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 200 మంది మాస్టర్ యోగ ట్రైనర్స్ కు ఈనెల 6 , 7 తారీకులలో 10 మంది యోగ గురువులచే జిల్లా కేంద్రంలో యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని , ఈ 200 మాస్టర్ ట్రైనర్స్ 8వ తారీఖు నుండి 12వ తారీకు వరకు మండల కేంద్రాలలో 11,400 మంది యోగా ట్రైనర్స్ కు శిక్షణ ఇస్తారని ఏ తరువాత వీరు గ్రామస్థాయిలోని ప్రజలకు యోగా శిక్షణ ఇస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా 4 లక్షల 62 వేల మంది యోగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా కార్యాచరణ ఉంటుందని తెలియజేశారు. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న దేవాలయాల లో 6 చోట్ల 500 మంది తో ప్రశాంతంగా ఉన్న ప్రదేశాలలో యోగ కార్యక్రమం జరపాలని ఆదేశించారు.అలాగే పర్యాటక ప్రదేశాము ఓర్వకల్లు లో ఈ నెల 17న , కర్నూలు పట్టణ కొండారెడ్డి బురుజు పై 18న కూడా యోగ ప్రదర్శన జరపాలని ఆదేశించారు. థి మాటిక్ యోగ లో భాగంగా 500 మంది పారిశుద్ధ శ్రామికులతో యోగా కార్యక్రమం నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ రకాల విభాగాలలో యోగ పోటీలు కూడా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. జూన్ 21న కర్నూలు లో వెయ్యి మందికి పైగా యోగాలో పాల్గొనేలాగా చర్యలు తీసుకోవాలని , జిల్లా లో మిగిలిన వారు రెవిన్యూ డివిజన్ , మండల మరియు గ్రామ స్థాయిలో ఎక్కడివారు అక్కడ యోగ కార్యక్రమం నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాస్టర్స్ ట్రైనేర్స్ దగ్గర నుండి గ్రామస్థాయి ప్రజల వరకు అందరిని అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. యోగ చేయడానికి కావలసిన స్థలము , త్రాగునీరు లాంటి మౌలిక సదుపాయాలు అధికారులు కల్పించాలని ఆదేశించారు. అందరూ సమన్వయంతో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కర్నూలు జిల్లాలో విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి విధివిధానాలు , అధికారుల బాధ్యతలు సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ వివరించారు. ఈ సమావేశానికి యోగ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ అమర్నాథ్ , జడ్పీ సీఈవో వెంకటరమణారెడ్డి , సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ , డెప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ , డి ఈ ఓ నాగరాజు , ఎస్ఎస్ఏ ఏపీసి లోకరాజు , ఎండోమెంట్ ఏసి సుధాకర్ రెడ్డి , డి పి ఓ భాస్కర్ , మెప్మా పి డి శ్రీనివాసులు , రీజనల్ టూరిజం అధికారి లక్ష్మీనారాయణ , రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి , కోశాధికారి విజయ్ కుమార్ , సీనియర్ యోగ గురువు బి టి జయలక్ష్మి , ఆయుష్ డాక్టర్ ప్రసాద్ , సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక ,ట్రైబల్ వెల్ఫేర్ డి డి సురేష్ , డి ఏస్ డి ఓ భూపతి , డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి , ఆర్ ఐ ఓ లాలెప్ప , డి ఎస్ ఓ రాజా రఘువీర్ , డ్వామా పిడి నరసింహ రెడ్డి , మైనారిటీ వెల్ఫేర్ హాస్టల్స్ కోఆర్డినేటర్ , ఆర్ట్ ఆఫ్ లివింగ్ , పతంజలి,యోగాంధ్ర కోర్డినేటర్ లు, క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అక్తర్ భాను పాల్గొన్నారు.

# గ్రామీణ యువత ఉపాధి సాధనకు డీడీయూ-జీకేవై శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి జూన్, 05 యువతరం న్యూస్: గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు నాణ్యమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అమలు చేస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిడియు-జికెవై 2.0లో భాగంగా కంప్యూటర్, ఇంగ్లీష్, డొమైన్ రంగాల్లో గ్రామీణ నిరుద్యోగ యువతి, యువకులకు శిక్షణకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి మరియు నైపుణ్య అధికారి సోమ శివారెడ్డి, డిఎస్‌డిఓ శ్రీకాంత్ రెడ్డి, సీడాప్ జెడిఎం అశోక్ కుమార్, నాక్ ఎడి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఆధునిక ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించడం ద్వారా వారికి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. డీడీయూ-జీకేవై 2.0 ద్వారా కస్టమర్ ఇంగ్లీష్, హాస్పిటాలిటీ, టెలికాం, గ్రీన్ జాబ్స్ వంటి డిమాండ్ ఉన్న రంగాల్లో 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతకు పూర్తిగా ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు సంబంధిత రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్లేస్‌మెంట్ సదుపాయాలు కూడా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నైపుణ్యాల పెంపుదల ద్వారా యువత ఆర్థికంగా స్వావలంబన సాధించడంతో పాటు తమ కుటుంబాల అభివృద్ధికి కూడా తోడ్పడగలరని అన్నారు. జిల్లాలో అర్హులైన నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో నమోదు చేసుకుని ఈ కార్యక్రమంలో పాల్గొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా పూర్తి వివరాలకు 8712495518 ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలియజేశారు.

# నేర నియంత్రణ ప్రజల భద్రతే లక్ష్యం

## రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్ .



కర్నూలు ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్ : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేరాల నియంత్రణకు అనుమానాస్పద వాహనాలను తనిఖీలు చేపడుతున్నారు. అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను సేకరిస్తున్నారు . కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్ డివిజన్ లలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. కర్నూలు నగరంలో కర్నూల్ నాలుగవ పట్టణ సీఐ విక్రమ సింహ ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్ బృందాలు, క్యూఆర్టీ పోలీసు బృందాలు పాల్గొని కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112 కు గాని లేదా డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు స్క్రీనింగ్ పై ప్రత్యేక శిక్షణ



కొత్తపల్లి జూన్ 5 యువతరం న్యూస్ : మండల కేంద్రం కొత్తపల్లిలో జడ్పీ హైస్కూల్ నందు కొత్తపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యురాలు గులాబ్నా బేగం ,ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వారు 6 సంవత్సరాల పిల్లలు శారీరక అభివృద్ధి మానసిక అభివృద్ధి లపై అవగాహన నిర్వహించారు. పిల్లల ఎదుగుదలతో మొదటి మూడు సంవత్సరాలు చాలా పిల్లల పెరగాలో వచ్చే లోపాలు ముందే గుర్తించడం వల్ల వారి యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరచుకో వచ్చున్నారు. ముందే వారి లోపాలను అధిగమిస్తే జీవిత పునాదులు వేయడంలో ప్రధానోపాత్ర వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిశోరి వికాసం-2026 వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం

## కిశోర బాల బాలికల సాధికారత-మనఅందరి బాధ్యత

## పిల్లలతో ప్రతిజ్ఞ చేయించిన అంగన్వాడీ టీచర్లు




పెద్దకడబూరు జూన్ 5 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో స్థానిక మెయిన్ స్కూల్ సమీపంలోని పాత పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కిశోరి వికాసం-2026 అంగన్వాడి పిల్లలకు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. (1) జీవన నైపుణ్యాలు స్వీయ అవగాహన (2) ఆరోగ్య మేళ మరియు అనీమియా పై అవగాహన (3) నా అవసరాలు మరియు మన వాళ్లు (4) లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం మరియు హెచ్ఐవి/ఎయిడ్స్ (5) చట్టాలపై అవగాహన వాటి యొక్క ప్రాముఖ్యత (5) ఆర్థిక నిర్వహణ (6) శారీరక వ్యాయమం (7) విద్య మరియు కెరీర్ మార్గదర్శకత్వం (8) స్మార్ట్ ఫోన్ వినియోగం (9) పొగాకు మద్యం డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం (10) పిల్లలకు గ్రామసభ వంటి విషయాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బి లక్ష్మి నరసమ్మ, హెల్త్ సంపర్ వైజర్ మహదేవి, ఐసిడిఎస్ సూపర్ వైజర్, సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ హసీనా బేగం, ఏఎన్ఎం ఎన్. ఈశ్వరమ్మ, కేస్ వర్కర్ బి శివమ్మ, ఎం ఎల్ హెచ్ ఎం లక్ష్మి, పీర్ ఎడ్యుకేటర్ కీర్తన మరియు అంగన్వాడీ టీచర్లు ఎన్ సుకన్య, కే చిట్టెమ్మ, ఎం ఆదిలక్ష్మి, ఎస్ తెరిషమ్మ అలాగే ఆశ వర్కర్లు, అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు లో సీడ్స్ కార్యాలయంలో సమావేశమైన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



అనంతపురం ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్: అనంతపురం జిల్లా కు సంబంధించిన రాప్తాడులోని ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫీస్ నందు సీడ్స్ జిల్లా మెనేజర్ సుబ్బయ్య,మరియు సీడ్ సప్లైయర్స్ తో సమావేశం అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి.

# డోన్ దాహార్తికి శాశ్వత పరిష్కారం

## రూ:26.69/- కోట్ల అమృత్ 2.0 పనులకు శ్రీకారం





(డోన్ ప్రతినిధి జూన్ 5 యువతరం న్యూస్) : డోన్ పట్టణ ప్రజలకు మెరుగైన త్రాగునీటి సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో అమృత్ 2.0 పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు నేడు డోన్ పట్టణంలోని అన్నా క్యాంటీన్ సమీపంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి,పాల్గొని శంకుస్థాపన చేశారు. రూ.26.69 కోట్లలి వ్యయంతో అమలు కానున్న ఈ ప్రాజెక్టు ద్వారా పాతపేటలో 7.5 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఒక ఓవర్ హెడ్ నీటి ట్యాంకు, ఆంజనేయస్వామి కొండపై 10 లక్షల లీటర్ల సామర్థ్యంతో మరో ఓవర్ హెడ్ నీటి ట్యాంకు నిర్మించనున్నారు. అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాలకు త్రాగునీటిని సమర్థవంతంగా సరఫరా చేసేందుకు కొత్త పైప్‌లైన్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....డోన్ పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా ఈ నిధులను మంజూరు చేసిందన్నారు.ఈ పనులు పూర్తయిన అనంతరం పట్టణ ప్రజలకు నాణ్యమైన త్రాగునీరు అందుబాటులోకి వచ్చి,నీటి ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, డోన్ పట్టణ అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులను తీసుకువచ్చేందుకు కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAW A R A PETA, KURNOOL DIST-518002, A P . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.